TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

విలేకరులు కావలెను

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక

తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,
నియోజకవర్గలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన
వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును.

9490617567 9490617666

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 01 VOLUME : 01 | సంచిక : 166 ISSUE NO : 166 | చీఫ్ ఎడిటర్ : చిన్నబాబు CHIEF EDITOR : CHINNABABU | గురువారం, నవంబర్ 27 2025 | పేజీలు : 8 PAGES : 8 | వెల : రూ. 4 /- RS : 4 /-

## 28న అమరావతికి నిర్మలా సీతారామన్

- పలు నూతన భవనాలకు శంకుస్థాపన



2లో

## హాంగ్‌కాంగ్‌లోని భారీ అగ్నిప్రమాదం


- 35 అంతస్తుల భవనంలో మంటలు
- 13 మంది దుర్మరణం



2లో

# నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

- విచ్చలవిడిగా మద్యం దుకాణాల ఏర్పాటు
- ఇలాగైతే రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుంది
- తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు





**హైదరాబాద్,నవంబర్ 26 :** రాష్ట్రంలో విచ్చలవిడిగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఇదే పరిస్థితి కొనసాగితే తెలంగాణ రాష్ట్రానికి కొత్త పేరు పెట్టాల్సి వస్తుందని సంచలన వ్యాఖ్యలు చేసింది. నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. వివరాల్లోకి వెళ్తే.. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సత్యనారాయణ కాలనీలో నివాసాల మధ్య కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ స్థానికులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. మద్యం దుకాణాల నియంత్రణపై తమకు పూర్తి అధికారాలు లేనప్పటికీ, ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకునే వరకు తాము ఆదేశాలు జారీ చేస్తామని స్పష్టం చేసింది. కనీసం రహదారిపైకి మిగతా2లో...



# గ్రామాలకు పల్లెపండుగ 2.0

- రూ. 6787 కోట్లతో అభివృద్ధి
- ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్

**అమరావతి,నవంబర్ 26 :** 'రాష్ట్రంలోని గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామ'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించినట్లే, పల్లె పండగ 2.0లో రెండింతల అభివృద్ధికి శ్రీకారం మిగతా2లో...





# నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

- ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దిశానిర్దేశం
- ఎన్నికలు సజావుగా నిర్వహించాలని సూచన

**హైదరాబాద్,నవంబర్ 26 :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని ఆమె సూచించారు. కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా మిగతా2లో...

# దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు

- అరుదైన ఖనిజాల కోసం ప్రత్యేక చర్యలు
- 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఆమోదం
- రెండు కీలక రైల్వే ప్రాజెక్టులకూ గ్రీన్ సిగ్నల్
- కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన అశ్విని వైష్ణవ్



**న్యూఢిల్లీ, 26 :** దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా కేంద్ర కేంద్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ ఒకేసారి నాలుగు ప్రధాన నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల దేశీయ ఉత్పత్తిని మిగతా2లో...



# అవినీతి అనకొండ సిఎం రేవంత్

- మున్సిపాలిటీల విలీనం దారుణం
- మండిపడ్డ మాజీ మంత్రి కెటిఆర్

**వరంగల్,నవంబర్ 26 :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఆయన అన్నద మ్ములు, అనుయాయులతో కలిసి ఓ అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన హెచ్ఐఎల్‌టీపీ పాలసీపై ఆయన నిప్పులు చెరిగారు. పరిసర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనపై తీవ్రంగా స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. 'మాజీ సీఎం కేసీఆర్ హయాంలో పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా మార్చడం జరిగింది. అదే విధంగా కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త పురపాలికలు ఏర్పాటు చేశారు. తాండాలను అప్‌గ్రేడ్ చేసి 8,800 గ్రామ పంచాయతీలను 12,800కు పెంచడం జరిగింది. మిగతా2లో...

# ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

- హాజరైన మంత్రులు, ప్రముఖులు



2లో

# జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్


- వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ
- అభినందనలు తెలియచేసిన సిఎం రేవంత్



**హైదరాబాద్, 26 :** తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాన్ నెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుం దన్నారు. ఇది భారతదేశంలో LEAP ఇంజిన్‌ల మొట్ట మొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (MRO)సెంటర్ అని తెలిపారు. రూ. 1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ స్థానిక ఎంఎస్ఎంఈలకు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను మిగతా2లో...

# వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

- పశ్చిమ వాయువ్య దిశగా పయనం
- తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన



2లో

# కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా...

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్,నవంబర్ 26 :** అధికార కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రావని తెలంగా ణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ జెండా గద్దెలను గ్రామాల్లో కూల్చివేయాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాల యంలో కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడు తూ.. బీసీ రిజర్వేషన్ల అంశంపై అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు. మిగతా2లో...

# గ్రామాలకు పల్లెపండుగ 2.0

(మొదటి పేజీ తరువాయి)

చుట్టినట్లు వెల్లడించారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా 13,326 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.6,787 కోట్ల వ్యయంతో 53,382 అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం శివకోడులో పల్లె పండగ 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించారు. బహిరంగసభలో మాట్లాడారు. పల్లె పండగ విజయం ఇచ్చిన స్ఫూర్తిని కొనసాగిస్తూ పల్లె పండగ 2.0 కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పవన్ తెలిపారు. పల్లె పండగ 1.0 కార్యక్రమం ద్వారా రూ. 2,525 కోట్ల విలువైన పనులు టైం బౌండ్ విధానంలో పూర్తి చేశాం. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు నిర్మించాం. పాడి రైతుల కోసం 22,500 మినీ గోకులాలు ఏర్పాటు చేశాం. మూగజీవాల దప్పిక తీర్చడానికి 15 వేల నీటి తొట్టెలు నిర్మించాం. లక్షకు పైగా నీటి కుంటలు ఏర్పాటు చేశాం. ఇప్పుడు పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా రూ. 5,838 కోట్ల అంచనా వ్యయంతో 8,571 కిలో మీటర్ల కొత్త రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. పాత రహదారులకు పునర్నిర్మాణం చేయబోతున్నాం. రూ. 375 కోట్ల వ్యయంతో 25 వేల మినీ గోకులాలు, రూ. 16 కోట్ల అంచనాతో 157 కమ్యూనిటీ గోకులాలు ఏర్పాటు చేస్తాం. రూ. 4 కోట్ల వ్యయంతో 58 కిలోమీటర్ల మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. పంచాయతీల పరిధిలో రూ. 406 కోట్లతో 15 వేల కొత్త అభివృద్ధి పనులు ప్రారంభిస్తాం. రూ.148 కోట్లతో డీపీఆర్సీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం చేయనున్నాం. వీటితోపాటు కోనసీమకు అదనంగా మరో రూ.100 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనను ఒకసారి గుర్తు చేసుకుంటే గుంతలుపడ్డ రోడ్లు, మరమ్మతులు నోచుకోని కాలువలు, పాలనపై ప్రశ్నిస్తే పెట్టిన అక్రమ కేసులు గుర్తుకొస్తాయి. గత ప్రభుత్వం నుంచి మన ప్రభుత్వానికి వారసత్వంగా ఏదైనా వచ్చింది అంటే అవి అప్పులు, సమస్యలు మాత్రమే. గత ప్రభుత్వ హయాంలో నాయకుల దగ్గరకు వెళ్లి ఇది చేయండి అని అడిగే పరిస్థితి ఉండేది కాదు. మార్పు కావాలని యువత బలంగా తీసుకున్న నిర్ణయంతో ఈ రోజు ప్రభుత్వం మారిపోయింది. అభివృద్ధి పనులకు వేల కోట్లు ఖర్చు చేయగలుగుతున్నామని గుర్తుచేశారు.గత ప్రభుత్వంలా మేము దోచుకోవడం లేదు. ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం లేదు. సంక్షేమం పేరుతో అభివృద్ధిని నిర్లక్ష్యం చేయడం లేదు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పెన్షన్లు మీకంటే బలంగా ఇస్తున్నాం. నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంక తరహాలో ఇక్కడ విప్లవాలు వస్తాయని కొంతమంది నాయకులు కలలు కంటున్నారు. గత ప్రభుత్వం ఇంకో ఏడాది అధికారంలో ఉంటే అలాగే జరిగేది. కానీ అదృష్టవశాత్తు ఎలాంటి గొడవలు లేకుండానే ఓటు అనే ఆయుధంతో యువత ప్రభుత్వాన్నే మార్చేశారని అన్నారు.

# దేశ మౌలిక సదుపాయాలే లక్ష్యంగా అడుగులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించడం అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది మోదీ సర్కార్. అలాగే మహారాష్ట్ర-గుజరాత్ ప్రజలకు ప్రత్యేక బహుమతులు సహా మొత్తం రూ. 19,919 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నిర్ణయాలను ప్రకటించారు. అరుదైన భూమి అయస్కాంతాలతో పాటు, ప్రభుత్వం రెండు కీలక రైల్వే ప్రాజెక్టులను కూడా ఆమోదించింది. ముంబై సమీపంలోని బద్లాపూర్-కర్జాత్ లైన్, గుజరాత్‌లోని ద్వారకా లైన్ లకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలు దేశవ్యాప్తంగా కనెక్టివిటీ గురించి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ ప్రాజెక్టులు లక్షలాది మంది ప్రయాణికులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయి. ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. అత్యధిక బడ్జెట్ కలిగిన పూణే మెట్రోకు కేంద్రం రూ. 9,858 కోట్లు గ్రాంట్‌ను అందించనున్నారు. 32 కిలోమీటర్ల కొత్త లైన్ వేయడానికి వీలు కల్పించింది కేంద్రం. ఈ మార్గం ఖరడి నుండి ఖడక్వాస్లా వరకు, నల్ స్టాప్ నుండి మాణిక్ బాగ్ వరకు నడుస్తుంది. ఇది పూణే మెట్రో నెట్‌వర్క్‌ను 100 కిలోమీటర్లకు పైగా విస్తరిస్తుంది. ట్రాఫిక్ జామ్‌లతో ఇబ్బంది పడుతున్న పూణే నివాసితులకు ఇది ఒక పెద్ద ఉపశమనం. భవిష్యత్ సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం అరుదైన భూమి శాశ్వత మాగ్నెట్ పథకాన్ని ఆమోదించింది. దీని కోసం రూ. 7,280 కోట్ల బడ్జెట్ కేటాయించింది. భారతదేశంలో హైటెక్ మాగ్నెట్లను తయారు చేయడమే దీని లక్ష్యం. ఈ మాగ్నెట్లను ఎలక్ట్రిక్ వాహనాలు, మొబైల్ ఫోన్లలో ఉపయోగిస్తారు. ఈ కొత్త ప్రణాళిక భారతదేశంలో అరుదైన-భూమి అయస్కాంతాల ఉత్పత్తికి పూర్తి దేశీయ పర్యావరణ వ్యవస్థను సృష్టిస్తుంది. ప్రస్తుతం, ఈ రంగంలో మనం ఇతర దేశాలపై ఆధారపడుతున్నాము. 159 కిలోమీటర్ల పొడవైన ఈ లైన్ దేవభూమి ద్వారకకు ప్రయాణించే రైళ్ల సంఖ్యను పెంచుతుంది. ఈ లైన్‌ను రెట్టింపు చేయడం వల్ల సరుకు రవాణా రైళ్లు వేగంగా నడపడానికి వీలు కలుగుతుంది. ఇది ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. ఈ నాలుగు నిర్ణయాల కోసం ప్రభుత్వం మొత్తం రూ. 19,919 కోట్లు ఖర్చు చేస్తోంది. ఇది ఒకే రోజులో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. ఇది రైల్వే, మెట్రో ప్రాజెక్టులను పరిగణనలోకి తీసుకుంది కేంద్రం. రేర్ ఎర్త్ పథకం దేశ సాంకేతికతకు కొత్త దిశానిర్దేశం చేస్తుంది. ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తవుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.


# అవినీతి అనకొండ సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

అధికారాన్ని వికేంద్రీకరించి, ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నం చేసింది' అన్నారు.'ఈ విషయంలో ప్రభుత్వం ఎవరితో చర్చించిందో తెలియదు. ఎందుకంటే, మున్సిపాలిటీల్లో ఎలాంటి తీర్మానాలు జరగలేదు. ఏ ఒక్క మున్సిపాలిటీ నుంచి కూడా కనీసం తీర్మానం తీసుకోలేదు. మున్సిపాలిటీలు కొలువు తీరి లేవు కాబట్టి ప్రజలతో నేరుగా అభిప్రాయ సేకరణ చేశారా ? అంటే అదీ చేయలేదు. అఖిలపక్ష సమావేశం పెట్టి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకున్నారా ? శాసనసభ పెట్టి సభ్యుల అభిప్రాయం తీసుకున్నారా అంటే అదీ లేదు. మరి ఎవరి ప్రయోజనాల కోసం, ఎవరి ఎజెండా కోసం, ఎవరి శాశ్వత దీర్ఘకాలిక ఆలోచనల కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తుందో మాకైతే తెలియడం లేదు. ఏ కారణం చేత ఈ ప్రతిపాదనను తెచ్చారో కూడా స్పష్టంగా లేదు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారుల ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తు న్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది' అన్నారు. 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్స్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ పేరుతో కొత్త పాలసీని తీసుకు వచ్చారు. పరిశ్రమలకు కేటాయి ంచిన భూములు అపార్ట్‌మెంట్లకు ఇస్తున్నారు. గతంలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు ప్రజలను ఒప్పించి, ఉపాధి అవకాశాల కోసం భూములను సేకరించిన తీరుగానే, గత ప్రభుత్వాలు హైదరాబాద్ నగరంలో 9,300 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయిం చాయి. కానీ, ప్రస్తుతం ఆ భూముల్లో అపార్ట్‌మెంట్లు, విల్లాల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకి భూములు తీసుకొని, వారికి తక్కువ ధర ఇచ్చి, సబ్సిడీపై పరిశ్రమలకు భూము లిచ్చిన తర్వాత పరిశ్రమలు నడవాలి. ఉపాధి దొరకా లి. యువతకు ఉద్యోగాలు రావాలి. రాష్ట్ర ఆదాయం పెరగాలని మేము ఆశిస్తున్నాం. రేవంత్ రెడ్డి గారి వైఖరి ఇందుకు విరుద్ధంగా ఉంది. హైదరా బాద్‌లోని పరిశ్రమల యజమానులు వచ్చి, అపార్ట్ మెంట్లు కట్టుకుంటాం, మాల్స్ కట్టుకుంటాం అంటే.. వారికి అడ్డికి పావుశేరు చొప్పున మార్కెట్ రిజిస్ట్రేషన్ ధరకు కాకుండా కేవలం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ వాల్యూలో 30శాతం మాత్రమే చెల్లించి, భూమిని కన్వర్ట్ చేసుకో వడానికి రేవంత్ రెడ్డి అనుమతిస్తున్నాడు' అని ఆరోపిం చారు. 'హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాల్లో పార్కులకు, పార్కింగ్‌లకు, బొందలగడ్డలకు, ఇల్లు కట్టుకోవడానికి జాగా లేదు. వీటికి జాగాలు వద్దట. కానీ, పారిశ్రామికవేత్తలు అడ్డికి పావుశేరుకు కొనుక్కున్న, ప్రభుత్వం ఇచ్చిన భూములను వారు ఇష్టం వచ్చినట్లు అమ్ముకుంటే మాత్రం రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపుతున్నారు. 9,300 ఎకరాల భూమి దాదాపు రూ.5లక్షల కోట్ల విలువైన ఆస్తి. దేశంలోని ఇతర రాష్ట్రాలు (ఉదా హరణకు ముంబయి) మిల్స్ కోసం ఇచ్చిన భూము లను 50శాతం వెనక్కి తీసుకొని, ప్రజల అవసరాల కోసం వినియోగిస్తున్నాయి. రేవంత్ రెడ్డి 'అవినీతి అనకొండ' అని.. రేవంత్ రెడ్డి, ఆయన అన్నదమ్ములు, ఆయన అనుయాయులతో కలిసి ఒక అవినీతి అనకొండ మాదిరిగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆ అవినీతి అనకొండ విశ్వరూపం ఏమి టంటే.. రూ.5 లక్షల కోట్లు విలువైన తెలంగాణ ప్రజల ఆస్తిని దోచుకుపోవడానికి, ఉద్దేశపూర్వకంగా గత ప్రభుత్వాలు పరిశ్రమలకు ఇచ్చిన భూములను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారు' అంటూ ధ్వజమెత్తారు.

# వాయుగుండంగా మారిన తీవ్ర అల్పపీడనం

- పశ్చిమ వాయువ్య దిశగా పయనం
- తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్ష సూచన



**హైదరాబాద్,నవంబర్ 26 :** తీవ్ర అల్పపీడనం వాయుగుండంగా మారింది. రానున్న 24 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశలో కదిలి మరింతగా బలపడనుంది. మధ్య బంగాళాఖాతానికి చేరే క్రమంలో బలహీనపడనుంది. అటు బుధ, గురువారాల్లో వాయుగుండం దిశపై మరింత స్పష్టత లభించే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే శ్రీలంక-నైరుతి బంగాళాఖాతం పరిసరాల్లో మరొక అల్పపీడనం ఏర్పడింది. బుధవారం తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. తర్వాతి 24 గంటల్లో ఇది కూడా వాయుగుండంగా బలపడే ఛాన్స్ ఉందన్నారు. రెండు వాయుగుండాలు ఉత్తర తమిళనాడు తీరం దిశగా కదలనున్నాయని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత కోస్తాంధ్ర వైపునకు చేరుకుని బలహీనపడనున్నాయి. నవంబర్ 30, డిసెంబర్ 1న తెలంగాణలో అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.మరోవైపు వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో చలి తగ్గింది. మెదక్‌లో 13.8 డిగ్రీలు, పటాన్ చెరువులో 14.4 డిగ్రీలు, ఆదిలాబాద్‌లో 14.7 డిగ్రీలు, హయత్ నగర్‌లో 15 డిగ్రీలు, రాజేంద్రనగర్‌లో 17 డిగ్రీలు, హనుమకొండలో 17.5 డిగ్రీలు, రామగుండంలో 17.5 డిగ్రీలు, నిజామాబాద్‌లో 17.6 డిగ్రీలు, దుండిగల్‌లో 17.7 డిగ్రీలు, నల్లగొండలో 18.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 18.2 డిగ్రీలు, హకింపేట్‌లో 18.7 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 19.1 డిగ్రీలు, ఖమ్మంలో 20.4 డిగ్రీలు, భద్రాచలంలో 20.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఏపీపై కూడా వాయుగుండం ప్రభావం పడనుంది.

# కాంగ్రెస్ పార్టీపై యుద్ధం చేస్తే తప్పా...

(మొదటి పేజీ తరువాయి)

బీసీలకు మోసం జరుగుతుంటే..ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి రియాక్షన్ లేదని విమర్శించారు. ప్రతిపక్షం గురించి తాను మాట్లాడనని.. మాట్లాడితే బద్నాం చేస్తారన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరాటం చేసిందేమీ లేదని కుండ బద్దలు కొట్టారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సరిగ్గా జరగలేదన్నారు. అందుకే బీసీలకు రిజర్వేషన్ల విషయంలో అన్యాయం జరిగిందని తెలిపారు. మంత్రులు,ఎమ్మెల్యేల ప్రమేయంతోనే ఈ రిజర్వేషన్లు ఖరారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని స్వయంగా జిల్లా కలెక్టర్లే చెబుతున్నారన్నారు. బీసీ జనాభాను కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపిందని పేర్కొన్నారు. జిల్లాల వారీగా 5 శాతానికి పైగా బీసీ జనాభా తగ్గించి చూపించారని చెప్పారు.21శాతం మాత్రమే బీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇచ్చిందని గుర్తు చేశారు. పంచాయతీ ఎన్నికలతో జనం బాట కార్యక్రమంలో స్వల్ప మార్పులు చేశామని చెప్పారు. పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు గ్రేటర్ పరిధిలో జనం బాట కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తనపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వరరెడ్డి ఎందుకు స్పందిస్తున్నారో అర్థం కాలేదన్నారు.ఏదైనా ఆరోపణలు చేస్తే.. అర్థం పర్థం ఉండాలని పేర్కొన్నారు. తాను ఎవరిపైనో ఆరోపణలు చేస్తే.. మహేశ్వరరెడ్డి తనపై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.

# 28న అమరావతికి నిర్మలా సీతారామన్

**అమరావతి,నవంబర్ 26 :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు.. వివిధ సంస్థల ఆఫీసులు కూడా రెడీ అవుతున్నాయి.. ఇక, ఆర్బీఐ సహా పలు జాతీయ, ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులు కూడా అమరావతిలో రానున్న రోజుల్లో తమ కార్యకలాపాల నిర్వహణ కోసం సిద్ధం అవుతున్నాయి.. వాటికి అనుగుణంగా ఇప్పుడు కొత్త భవనాలను నిర్మించనున్నారు.. 28న రాజధాని అమరావతిలో పర్యటించనున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. రాజధాని అమరావతిలో ఆర్‌బిఐ సహా 25 జాతీయ, ప్రయివేట్, ప్రభుత్వ రంగ బ్యాంక్‌లకు సంబంధించిన నూతన భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు.. అన్ని బ్యాంకులకు ఒకేసారి శంకుస్థాపన చేయనున్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్..ఇక, నిర్మలా సీతారామన్ పర్యటన నేపథ్యంలో.. CRDA ప్రధాన కార్యాలయం వద్ద సభా వేదిక ఏర్పాటు చేయనున్నారు.. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారాయణ, నారా లోకేష్ హాజరుకానున్నారు. ఇప్పటికే వివిధ బ్యాంకులకు భూ కేటాయింపులు చేసింది జ=ణూ.. బ్యాంకులతో పాటు.. అధికారుల నివాస భవనాలకు శంకుస్థాపన చేయనున్నారు.. ఇప్పటి వరకు కేవలం ఏపీ ప్రభుత్వం భవనాలు మాత్రమే నిర్మాణం జరుగుతుండగా.. ఇప్పుడు అన్ని ప్రధాన బ్యాంక్ కార్యాలయాల నిర్మాణం ప్రారంభం కాబోతుంది.. ఈ నేపథ్యంలో అమరావతిలో ఆర్థిక కార్యకలాపాలపై దృష్టి పెట్టిన ప్రభుత్వం.. ముందుకు సాగుతోంది.

# హాంగ్‌కాంగ్‌లోని భారీ అగ్ని ప్రమాదం

**హాంగ్‌కాంగ్,నవంబర్ 26 :** హాంగ్‌కాంగ్‌లోని 35 అంతస్తుల హౌసింగ్ కాంప్లెక్స్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో 13 మంది మృతి చెందారు. మరికొందరు మంటల్లో చిక్కుకున్నట్లు సమాచారం. సంఘటన స్థలంలోనే తొమ్మిది మంది మరణించగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో నలుగురు మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాదం నుంచి బయ టపడిన హౌసింగ్ కాంప్లెక్స్‌లోని వందలాది మందిని తాత్కాలిక ఆశ్రయాలకు తరలించారు. థాయ్ పో జిల్లాలోని ఆకాశహర్మ్యాల్లో బుధవారం మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాప్తి చెంది ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ఆ నివాస సముదాయంలో సుమారు 2,000 ఇళ్లు ఉన్నాయని, అందులో కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనను 4వ నెంబరు ప్రమాదంగా అధికారులు ప్రకటించారు. పరిస్థితి ప్రకటించిన పుడు భారీ స్థాయిలో ఫైరింజన్లు, సిబ్బందిని మోహరించవలసి ఉంటుంది. ఈ నివాస సమదాయంలో దాదాపు 4,800 మంది నివసిస్తున్నారు. 128 అగ్నిమాపక వాహనాలు, 57 అంబులెన్సుల ను ఘట నా స్థలానికి తరలించారు.మంటల్లో చిక్కుకున్నవారిలోవృద్ధులుఅధికంగాఉన్నట్లు అధికారులు తెలిపారు.

# జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

కల్పిస్తుందన్నారు. ఇవాళ సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ ఇంజిన్ ఎమ్ఆర్‌వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడిం చారు. ఈ ఎమ్ఆర్‌వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్ఎంఈలు ఉన్నాయన్నారు. తమ ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎమ్ఎస్ఎమ్ఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు.30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు.

# నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలా?

(మొదటి పేజీ తరువాయి)

మద్యం దుకాణాలు కనిపించకుండా ఏర్పాటు చేయాలన్న ఆదేశాలను కూడా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరణ ఇవ్వాలని నాగారం మున్సిపల్, ఎక్సైజ్ శాఖ అధికారులతో పాటు సదరు మద్యం దుకాణం యజమానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ, ఎన్నికల నియామావళిని పకడ్బందీగా అమలు చేయాలని ఆమె అన్నారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ల ప్రక్రియతో పాటు భద్రత, పోలింగ్ ఏర్పాట్లపై చర్చించారు.

# ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ ప్రమాణం

**హైదరాబాద్,నవంబర్ 26 :** తెలంగాణలో ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల హాడావిడి మొదలైంది.



ఈ క్రమంలో ఇప్పటి వరకు రిజర్వేషన్ ల అంశం మీద వాయిదా పడ్డ ఎన్నికల నోటిఫికేషన్ ను ఎట్టకేలకు తెలంగాణ ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను విడుదల చేసింది. మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశ డిసెంబర్ 11 న పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఆ తర్వాత డిసెంబర్ 14, మూడో దశలో డిసెంబర్ 17న ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎన్నికలు జరిగిన రోజు మధ్యాహ్నం తర్వాత ఎన్నికల అధికారులు రిజల్ట్ ను ప్రకటిస్తారు.మరోవైపు సర్పంచ్ ఎన్నికలపై ఇప్పటికే కేటీఆర్ కాంగ్రెస్ పై పంచ్ లు వేశారు. రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ బీసీలను మోసం చేసిందంటూ ట్వీట్ చేశారు. మరోవైపు తెలంగాణ రాజకీయాల్లో సర్పంచ్ ఎన్నికలపై కూడా అన్ని పార్టీలు ఫోకస్ పెట్టాయి. మరోవైపు ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో 25 వేల భారీ మెజార్టీతో గెలిచిన నవీన్ యాదవ్ ఈ రోజు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అదే విధంగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ నవీన్ యావత్ తో ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంకు మంత్రులు శ్రీధర్ బాబు, అజరుద్దీన్ తో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, వీహెచ్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్ల మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపొందారు. ఎన్నికల అధికారులు నవీన్ యాదవ్ గెలుపుని అధికారికంగా ప్రకటించారు. మరోవైపు.. తనపై ఎంత చెడుగా ప్రచారం చేసిన కూడా భారీ మెజార్టీతో గెలపించిన ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98
గురువారం, నవంబర్ 27, 2025
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY


# ములుగు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల గురించి విలేకర్ల సమావేశంలో

**- గొప్ప వీరయ్య మాన్య సీమా పరిరక్షణ సమితి డోల్ దెబ్బ రాష్ట్రఅధ్యక్షులు**

**- తెలంగాణ రాష్ట్రములో ఎస్సి ఎస్టీ బీసీల రిజర్వేషన్ పై చేయబడిన 50%శాతం ఏది**




**ములుగు జిల్లానమస్తే భారత్(ప్రతినిధి)** పంచాయతీ రాజ్ ఎన్నికల గురించి మాట్లాడుతు ఎన్నికల కమిషన్ కు గిరిజనులు షెడ్యూల్ ప్రాంత పంచాయతీరాజ్ పెసా చట్టం 1998 మరియు నియమాలు 2011 గుర్తుకు రావడం లేదా తెలంగాణ రాష్టంలో ఎస్సి, ఎస్టీ, బీసీల రిజర్వేషన్ పై చేయబడిన 50% శాతం పరిమితిని తొలగించడానికి రాజ్యాంగ 81వ సవరణ చట్టం 2000 సంవత్సరంలో చేయబడినది ఇది రాజ్యాంగంలోని 16వ ఆర్టికలుకు 4-బి క్లాస్ ను చేర్చడం ద్వారా లోపాన్ని సరిది ద్దింది 50% రిజర్వేషనులు మించరాదు అనే నియమం చెల్లదు రాజ్యాంగం 81వ సవరణ ద్వారా ఎంత శాతమైన రిజర్వేషనులు ఇవ్వవచ్చు ఇందిరా సహాని వర్సెస్ యూనియన్ అఫ్ ఇండియా మధ్య జరిగిన కేసు తీర్పులో సుప్రీం కోర్ట్ తొమ్మిది మంది జర్జీల రాజ్యాంగ ధర్మశానం 6:3 మెజార్టీ తీర్పులో ఎస్సి రిజర్వేషన్ ఎస్టీ రిజర్వేషనులను వేరు వేరుగా చూడాలని తెలిపింది తెలంగాణ పంచాయతీరాజ్ చట్టము 2018 ప్రకారము ఎన్నికల నోటిఫికేషన్ షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతము సర్పంచులు వార్డ్ నెంబర్లు నోటిఫికేషన్ చెల్లదు రాజ్యాంగ విరుదంగా నోటిఫికేషన్ ఇచ్చినారు షెడ్యూల్ ఏరియా ఏజెన్సీ ప్రాంతము షెడ్యూల్ ప్రాంతము పంచాయతీరాజు పెసా చట్టము 1998 మరియు నియమాలు 2011రూల్ %+.వా% నెంబర్ 66.తేది 24/03/2011ప్రకారము షెడ్యూల్ ప్రాంతము సర్పంచుల వార్డునెంబర్ల నోటిఫికేషన్ ఇవ్వాలి ఇవ్వవలసి ఉంది సర్పంచులు వార్డునెంబర్లు నోటిఫికెన్ తప్పు ఇచ్చారు

# తులం బంగారం మరిపించడానికే మహిళలకు చీరలు ఎర వేస్తున్నారు

**ప్రతి మహిళకు 2.500 రూపాయలు ఎందుకు ఇస్తలేవ్ రేవంత్ రెడ్డి**
**వృద్ధులు వితంతుంతుల పెన్షన్ 4.000 ఏమైనవి" వికలాంగులకు 6.000 వేల రూపాయలు ఎక్కడ**
**మహిళలను పక్కతోవ పట్టించేందుకు ఈ చీరలు ముంగలేసుకున్నా కాంగ్రెస్**
**పండగలకు ఇవ్వాల్సిన చీరలు ఎలక్షన్ ముందు ఇవ్వడం వెనుక మర్మం ఏంటి కాంగ్రెస్ చెప్పాలి**
**స్థానిక సంస్థల ఎన్నికల కోసమే" కాంగ్రెస్ పార్టీ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం**
**ఎంకనోళ్ల వెంకటేష్ " బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



**నమస్తే భారత్ షాద్ నగర్ నవంబర్26:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీల తో అధికారంలో వచ్చి సుమారు రెండు సంవత్సరాలు అవుతుంది, ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన ఈ అంశం అయిన అమలు చేసిందా 6 అబద్దాల గ్యారంటీలు 400 అబద్ధపు హామీలతో మహిళలకు అర చేతిలోనే నక్షత్రాలు చూపించి మహిళలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి మహిళలకు రేవంత్ రెడ్డి ఓరగా బెట్టింది ఏంటంటే ఫ్రీ బస్సు తర్వాత ఇప్పుడు చీరలు పంచడం కానీ మహిళలకు చీరలు ఎప్పుడూ ఇస్తారో తెలుసా సంప్రదాయంగా పండగలకు ఇంటికి వచ్చిన అక్క చెల్లెలకు చీరా సారే ఇచ్చి పంపుతారు, ఇలా ఎప్పుడూ పడితే అప్పుడు నీ ఎన్నికల కోసం తెలంగాణా ఆడపడుచుల ఆత్మాభిమానం తో ఆడుకోవద్దని ముఖ్యంగా రేవంత్ రెడ్డి గాని కాంగ్రెస్ పార్టీ గాని మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి లేదంటే ఆ చిరతోనే మీకు ఊరి వేసి చంపుతారు జాగ్రత్త, మహిళల విక్నీస్ తో ఆడుకోవద్దని వారు ఎంత సాఫ్ట్ గా ఉంటారో అంత భద్రకాళి గా మారతారు గుర్తుంచుకోండి అని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు బీజేపీ సీనియర్ నాయకులు ఎంకనోళ్ల వెంకటేష్.

# కేసీఆర్ అమరణ నిరాహారదీక్షనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మార్గం వేసింది

**- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**- జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన దీక్షా దివాస్ సన్నాయక సమావేశంలో పాల్గొన్న అంజయ్య యాదవ్**












**నమస్తే భారత్ షాద్ నగర్ నవంబర్26:**2009లో ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నాడని, ఆ నిరసన దీక్షనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సూచించిందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షా దివాస్ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ నవంబర్ 29 న దీక్షా దివాస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంచను అడ్డుకునేందుకు అప్పటి పాలకులు అడుగడుగునా అడ్డుపడ్డారని, సమైక్యవాదుల కుట్రలను ఎప్పటికప్పుడు భగ్నం చేస్తూ స్వరాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు ఆయన ఉద్యమించిన తీరు ఎప్పటికీ ఆదర్శనీయమని అభిప్రాయపడ్డారు. స్వరాష్ట్ర ఏర్పాటు అనంతరం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, సకలజనులకు సంక్షేమ పథకాలు అందాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో కేసీఆర్ ది ప్రముఖ పాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, కార్తిక్ రెడ్డి తదితరులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# బీరవెల్లి వారి వివాహ మహోత్సవ వేడుకకు హాజరైన దామరకొండ

**- చిలువేరు సమ్మి గౌడ్**



**నమస్తే భారత్:-కేసముద్రం** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మాజీ మార్కెట్ చైర్మన్ బీరవెల్లి ఉమా-భరత్ కుమార్ రెడ్డి ల కుమార్తె భార్గవ రెడ్డి వివాహం వరుడు హృదయ్ కుమార్ రెడ్డి తో హనుమకొండలోని రెడ్డి కన్వెన్షన్ హాల్ రాంపూర్ లో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,దామర కొండ ప్రవీణ్,ఎర్రంశెట్టి అశోక్ లు హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.

# రాష్ట్రస్థాయికి ఎంపికైన మరాఠీ మోక్షిత



**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్)** నారాయణపేట జిల్లా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత స్థాయి విద్యార్థుల వరకు నిర్వహించారు. ఒకటవ తరగతి వరకు నిర్వహించిన పోటీలో అశోక్ నగర్ శిశుమందిర్ పాఠశాలకు చెందిన (మోక్షిత మరాఠీ) జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలకు ఎంపికై ంది. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు మరాఠీ వెంకట రాములు స్వప్న రాణి మాట్లాడుతూ పిల్లలకు సంస్కృతి సంప్రదాయ పద్ధతులను నేర్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులపై ఉందన్నారు. తమ బిడ్డకు చిన్నప్పటి నుంచే హనుమాన్ చాలీసా, భగవద్గీత శ్లోకాలను నేర్పిస్తున్నామన్నారు. ఇలాంటివి నేర్పించడం వల్ల విద్యార్థులు సమాజంలో ఉత్తమ పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశాలు ఉంటాయని తెలిపారు.

# కార్మిక వర్గం త్యాగాలను కాలగర్భంలో కలిపిన మోడీ

**:- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజా సాహెబ్,**

**:- నూతన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులకు సంకెళ్లు**

**:- సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రంగన్న,**




**పత్తికొండ26(నమస్తే భారత్):** నూతన కార్మిక చట్టాలైన నాలుగు లేబర్ కొడ్ లను నవంబర్ 21న అమలు చేసిన నల్ల చట్టాలను రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకి వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం సిఐటియు,ఏఐటియుసి, రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నాలుగు స్తంభాలు కూడలి నందు నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు మండల అధ్యక్షులు గోపాల్ అధ్యక్షతన వహించగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చక్రాల వెంకటేశ్వర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజా సాహెబ్, సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, ఏఐటీయూసీ మండల కార్యదర్శి రంగన్న, మాట్లాడుతూ భారతదేశ కార్మికవర్గం సుదీర్ఘకాలం అనేక త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి.. వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను ఈ నెల 21 నుంచి మోదీ ప్రభుత్వం అమలులోకి తెచ్చినదని. గతంలో కార్మికవర్గానికి రక్షణగా ఉన్న 29 చట్టాలు నేటి నాలుగు కార్మిక స్మృతులు(కోడ్స్) కాలగర్భంలో కలిసిపోయాయని. నూతన కోడ్స్ సంఘటిత, అసంఘటిత కార్మికులకు శ్రేయస్సు, సంక్షేమం, భద్రత చేకూర్చకపోగా ఆచరణలో అవి వారి పాలిట సంకెళ్లు అవుతాయని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంపద సృష్టికర్తలైన శ్రామికులను పెట్టుబడికి బానిసలుగా మార్చుతాయని ఆశ్రిత పెట్టుబడిదారులకు లాభాలు కురిపించటమే ప్రభుత్వ లక్ష్యం అని వారన్నారు. వ్యాపారులకు పెట్టుబడిదారులకు బడా కంపెనీ దారులకు ఈ కోడ్స్ ధ్యేయంగా సులభతరం అని ప్రభుత్వం ఉద్దేశం. అంటే పాత చట్టాలలో కార్మికులకు రక్షణగా ఉన్నవాటిని తొలగించడాన్ని కార్మికుల హక్కులు హరించడమేనని ఎవరికైనా సులభం గా అర్థమవుతుందని ఐదేళ్లుగా ఈ చట్టాలను నిర్వీర్యం చేయా లని చూస్తున్న మోదీ ప్రభుత్వం అప్పటి నుంచి కార్మికుల ఆగ్రహ జ్వాలలకు భయపడి వెనుకడుగు వేసిందని కానీ, బిహార్ ఎన్డీఏ కూటమికి అత్యధిక మెజార్టీ రావడంతో కేంద్రంలో కార్పొరేట్ అనుకూల విధానాల అమలు వేగవంతమైందని వెంటనే ఈ నాలుగు లేబర్ కోడ్లనురద్దుచేసి 29 చట్టాలను అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు రంగారెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు నెట్టికంటయ్య, సిపిఎం రైతు సంఘం నాయకులు కారప్ప, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జై, హమాలి వర్కర్ సీనియర్ నాయకులు ఉరుకుందు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మంజు, రంగనాథ్, డివైఎఫ్ఐ నాయకులు దూదెకొండ కోడం దుగ్గెన్న, డి. అల్లిపిర, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు పెద్ద కాశన్న, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసన్న, భుజులు, ఎంపీటీసీ పెద్ద వీరన్న, ఏఐటీయూసీ నాయకులు కృష్ణ, గుండు భాష, మాదన్న రైతు సంఘం నాయకులు ఉమాపతి, ఎం. కారన్న, పాల్గొన్నారు,

# లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ



**నమస్తే భారత్ :-తొర్రూరు** లయన్స్ క్లబ్ ఆప్ తొర్రూరు అధ్యక్షులు డాక్టర్ సూన్నం నరసయ్య ఆధ్వర్యంలో కస్తూరి ఉప్పలయ్య మృతి చెందడంతో వారి కుటుంబంలో సభ్యులతో మాట్లాడి నేత్రదానానికి ఒప్పించి వారి సమ్మతంతో నేత్రాలు సేకరించి ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ నర్సయ్య మాట్లాడుతూ నేత్రదానం మరొకరికి ప్రాణదానమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ కిరణ్ కుమార్,సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, మాజీ అధ్యక్షులు తమ్మి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగూడూరు మండలంలో ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మిక తనిఖీ చేసిన డి.ఈ ఎం శ్రీరాములు



**నమస్తే భారత్ :-అడ్డగూడూరు**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం మండలంలోని ఇల్లు లేని నిరుపేదలకు ఆసరుగా నిలుస్తున్నాయి.ఇందిరమ్మ ఇండ్లు మండలంలోని శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎంపికైన లబ్ధిదారులు ముమ్మరంగా చేపడుతున్నారు.ఈ ఏడాది ఆగస్టులో లబ్ధిదారులు ముగ్గులు పోసుకొని నిర్మాణాలు పిల్లర్లు ఏర్పాటు చేసుకొని బేస్మెంట్ వరకు లెవెల్ ఇండ్ల నిర్మాణాలు కొనసాగుతూ.స్లాబ్ లేవల్ వరకు వచ్చాయి.(డి)రేపాక, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడు ముక్కెర్ల సైదులు స్లాబు వేసుకొని ఇల్లు పూర్తి చేశారు. కంచనపల్లి గ్రామంలో గిరగాని దుర్గమ్మ స్లాబ్ లెవెల్ వరకు పూర్తి చేసిన వారితో డి.ఈ ఎం శ్రీరాములు మాట్లాడుతూ.మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సూచనలు ఇచ్చారు.లబ్ధిదారులు 800 నుండి 900 స్లాబ్ ఏరియా చదరపు అడుగులు పరిమితం చేయాలన్నారు.1000 చదరపు అడుగులు మించి చెల్లింపులు ఉండవని డి.ఈ శ్రీరాములు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్లను ఎంత తొందరగా పూర్తి చేస్తారో అంత త్వరగా బిల్లులు వస్తాయని హౌసింగ్ డి.ఈ లబ్ధిదారులకు సూచనలు ఇచ్చారు.గ్రామాలలో పర్యటిస్తూ..ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి పరిశీలిస్తున్నారు. లబ్ధిదారులతో మాట్లాడి బిల్లులు పెండింగ్ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. హౌసింగ్ ఏఈ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అందుబాటులో ఉండి ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కోసం ఫోన్ చేస్తే సమాచారం అందిస్తూ విధి నిర్వర్ణను బాధ్యతగా నిర్వహిస్తూ..లబ్ధిదారుల ఇంటి సమస్యలను పరిష్కరించే దిశగా ఇంటి నిర్మాణం త్వరగా చేయించే విధంగా లబ్ధిదారులకు అందుబాటులో ఉంటానని అడ్డగూడూరు హౌసింగ్ ఏఈ గోపిసింగ్ తెలిపారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారమే ఎస్.ఎఫ్.ఐ ఎజెండా

**ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు**

**ఎస్ఎఫ్ఐ మరిపెడ మండల నాలుగో మహాసభ నిర్వహణ**

**నమస్తే భారత్:-మరిపెడ**





విద్యారంగ సమస్యల పరిష్కారమే ఎస్ఎఫ్ఐ ఎజెండా అని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మరిపెడ మండలం నాలుగో మహాసభకు వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న విద్యారంగా సమస్యలు పట్టించుకోవడంలేదని విమర్శించారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 8 వేల కోట్ల పెండింగ్స్ స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ ఉన్నాయని అన్నారు. స్కాలర్షిప్ల విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న కళాశాల హాస్టల్లకు సొంత భవనాలు లేకపోవడం వల్ల విద్యార్థులు నాన అవస్థలు పడుత ున్నారని. వాపోయారు. ప్రభుత్వ. విద్యార్థుల. సమఅన్నార ు..అనంతరం మాజీ ఎస్.ఎఫ్.ఐ డివిజన్ అధ్య క్షుడు మధుసూదన్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఎప్పుడు ముందుం టుందని అన్నారు కావున విద్యార్థులు అందరూ ఎస్ఎఫ్ఐ జెండా పట్టుకుని పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మరిపెడ మండల నాయకులు పెద్దపులి బాసు,బాణాల. గోపి,మహేష్,నవీన్,ప్రకాశ్,వినయ్,అఖిల,మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు.రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని.

**- ఎన్నికల ప్రవర్తనా నియమావళి కట్టుదిట్టంగా అమలు.**

**- నామినేషన్ల స్వీకరణకు పటిష్ఠ ఏర్పాట్లు.**

**- మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి.**

**- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమిషనర్.**

**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్**






పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సీపీలతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నారా యణపేట కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పి డాక్టర్ వినీత్ ,అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న గ్రామ పంచా యతీలకు 2వ సాధారణ ఎన్నికలను మూడు విడుతలలో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని, డిసెంబర్ 11న మొదటి విడత, డిసెంబర్ 14న రెండవ విడత, డిసెంబర్ 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ జరగనున్నట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికల సంబంధించి గ్రామానికి అప్ డేట్ చేసిన రిజర్వేషన్లు, ఏ విడత పోలింగ్ ఉంటుంది, పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో నమోదు చేయాలని అన్నారు. టి-పోల్ వెబ్ సైట్, యాప్ లో వచ్చే ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లాలో నోడల్ అధికారిని నియమించాలని, ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే ఫిర్యాదులను మూడు రోజులలో పరిష్కరించాలని అన్నారు. నవంబర్ 23న ఫైనల్ చేసిన ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 2 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న భవనం దగ్గర హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వెబ్ క్యాస్టింగ్ జరిగే పోలింగ్ కేంద్రాల వివరాలు పంపాలని , పోలింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు, ఫర్నిచర్, పవర్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 27న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు పంచాయతీ పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాల ని అన్నారు .నవంబర్ 27 నుంచి నవంబర్ 29 వరకు ప్రతి రోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన నవంబర్ 30 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు. అభ్యర్థుల జాబితా పై అప్పిళ్ళ కోసం డిసెంబర్ 01, సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, డిసెంబర్ 2 నాడు ఆపిళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 03 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పిళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవస రమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రింటర్లకు అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార కరపత్రాల ముద్రణ చేయవద్దని ఆదేశాలు జారీ చేయాలని, ఎన్నికల ప్రచారం సంబంధించి అభ్యర్థుల వ్యయ వివరాలను నమోదు చేసేందుకు ధరలను ఖరారు చేయాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ లకు ఎన్నికల కమిషనర్ సూచించారు. ప్రతి మండలానికి ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, ఒక ఏ.ఈ.ఓ (సహాయ వ్యయ వివరాల నమోదు అధికారి), ప్రతి జిల్లాకు ఒక స్టాటిక్ సర్వేలెన్స్ బృందం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తప్పనిసరిగా జరిగేలా పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎం.సి.ఎం.సి కమిటి, జిల్లా మీడియా సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో వినియోగించే ఎలక్ట్రానిక్ వీడియోలకు ముందుగా ఎం.సి.ఎం.సి అనుమతి ఉండాలని అన్నారు. ఎన్నికల దృష్ట్యా తనిఖీలు నిర్వహించే నేపద్యంలో రైతులు పంట డబ్బులు తీసుకుని వెళ్లే సమయంలో తప్పనిసరిగా రశీదు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఎం.సి.సి అమలులో నిర్వహించే తనిఖీల లో నగదు, బంగారం, ఇతర పరికరాలు సీజ్ చేసే సమయంలో తప్పనిసరిగా రశీదు అందించాలని, సీజ్ చేసిన పరికరాలకు సంబంధించిన ఆధారాలు సమర్పించేందుకు ఏ అధికారి ముందు హాజరు కావాలని వివరాలు ఆ రసీదు లో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి.మహేష్,నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండ లోని ఎంపీపీ పాఠశాల లో భారత రాజ్యాంగ దినోత్సవ లో పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్

**- కప్పట్రాళ్ల బుజ్జమ్మ**

**- దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు**

**దేవనకొండ26(నమస్తే భారత్):** దేవనకొండ మండలం లోని ఎంపీపీ పాఠశాల విద్యార్థులలో బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు,భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని ప్రపంచం లోకి అతి పెద్దదైన మన భారతదేశం రాజ్యాంగం పెద్దదని రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని మన దేశం లౌకిక దేశం మనమంతా అసమానతలు లేని సమాజం కొరకు కృషి చేయాలనిఅన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పాలక ప్రభుత్వాలు అమలు చేయాలని అప్పుడే గ్రామ అభివృద్ధి దేశ అభివృద్ధి చెందుతాదని అన్నారు ప్రజలందరూ రాజ్యాంగాన్ని గౌరవించి రాజ్యాంగంలో ఉన్న హక్కులు అమలు చేసుకోవడానికి మనమంతా కృషి చేయాలని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని వారు తెలిపారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కప్పట్రాళ్ళ బొజ్జమ్మ , దేవనకొండ మాజీ ఎంపీపీ రామచంద్ర నాయుడు విచ్చేసి రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు మరియు



ఉపాధ్యాయులు గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

# అంతరాష్ట్ర కోకో టోర్నమెంట్లో నాలుగో స్థానం సాధించిన తుగ్గలి కోకో విద్యార్థులు



**తుగ్గలి26(నమస్తే భారత్)** మద్దికేరలో సుబ్రహ్మణ్య స్వామి షష్టి మహోత్సవ సందర్భంగా అంతర్రాష్ట్ర కోకో టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో తుగ్గలి క్రీడాకారు లు అద్భుతంగా ఆడి 5000, ఫోర్త్ ప్లేస్ విజయం సాధించడం జరిగింది. క్రీడాకారులకు గ్రామ పెద్దలు, సీనియర్ క్రీడాకారులు, ప్రధానోపాధ్యాయులు అగస్టీన్, అభినందించారని వ్యాయామ ఉపాధ్యాయుడు చందు నాయక్ తెలిపారు. క్రీడాకారులు ధను, మోటో,అనిల్, లక్కీ, హరి, శివ, సాయి, పవన్ పవన్, రామ్మోహన్, విజయ్, మహేంద్ర, రంజిత్, అరుణ్, రంగా, భాష,మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# మెదక్ నూతన విద్యుత్ డివిజన్ ఇంజనీర్ గా రామేశ్వర స్వామి



**మెదక్,నవంబర్26(నమస్తే భారత్ ప్రతినిధి):**
మెదక్ విద్యుత్ శాఖ నూతన డివిజనల్ ఇంజనీర్ (డిఈ)గా రామేశ్వర్ స్వామీ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. సంగారెడ్డి టి ఆర్ఈ ఏడిఈగా విధులు నిర్వహిస్తున్న రామేశ్వర స్వామీ పదోన్నతిపై మెదక్ డివిజన్ డిఈ నియమితులయ్యారు. ఈసందర్భంగా మెదక్ విద్యుత్ అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రామేశ్వర స్వామీ మాట్లాడుతూ విద్యుత్ అధికారులు,సిబ్బంది సహకారంతో మెదక్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో 1104 యూనియన్ నాయకులు నేత ప్రసాద్, విఠల్ , రాంపురం నాగేష్, వరప్రసాద్, కామారం శ్రీనివాస్,రెడ్డి, విజయ్ కుమార్, రవీందర్ గౌడ్,మరాఠీ శ్రీనివాస్, ఇబ్రహీం,దుర్గా ప్రసాద్,టేక్మల్ సంగయ్య,బలరాం, తదితరులు పాల్గొన్నారు.

# రాతన గ్రామంలో సచివాలయం పిహెచ్సి అకస్మితంగా తనిఖీ చేసిన ఆర్డిఓ భరత్ నాయక్





**తుగ్గలి26 (నమస్తే భారత్)** తుగ్గలి మండల పరిధిలోని రాతన సచివాలయాన్ని రాతన పిహెచ్సి సెంటర్ ను పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన సూచిం చారు. సిబ్బంది సమయ పాలన పాటిం చాలని. లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆర్డిఓ వెంట ఎమ్మార్వో రవి, విఆర్ఓ నాగేంద్ర, ఏఎన్ఎం శ్రీదేవి ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# సర్పంచ్ రిజర్వేషన్ లో బీసీలకు తీవ్రమైన అన్యాయం

**నమస్తే భారత్ :-తొర్రూరు** రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఎన్నికల సంఘం విడుదల చేసిన సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్ కేటాయింపులో బీసీలకు అన్యాయం జరిగిందని సామాజికవేత్త దొనికెన కుమారస్వామి అన్నారు.పట్టణ కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో బుధవారం బీసీ నాయకులు నిరసనను చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ సర్పంచుల రిజర్వేషన్ల ప్రక్రియ రాష్ట్రంలో అత్యంత లోపభూయిష్టంగా ఉందని,రొటేషన్ పద్ధతని, లొట్టపీసు పద్ధతని, వాని బొంద బొష్నాకులని కారణాలు చెప్పి బీసీలకు మొండి చేయి చూపి, బీసీలను ప్రభుత్వాలు బొంద పెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని, 100 శాతం ఎస్టీ జనాభా ఉన్న గ్రామ పంచాయితీల్లో సర్పంచ్ పదవికి రిజర్వేషన్ పరంగా ఎస్టీలకు కేటాయిస్తున్నట్లుగా అధిక బీసీ జనాభా ఉన్న గ్రామ పంచాయితీల్లో కూడా సర్పంచుల స్థానాలు చట్టబద్ధంగా బీసీలకే కేటాయించే విధంగా మార్చాలని డిమాండ్ చేశారు.దాదాపు 150 కులాల భాగస్వామ్యం ఉన్న బీసీల్లో ఒక మండలంలో 40 గ్రామ పంచాయితీలు ఉంటే అందులో ఒకటో రెండో గ్రామ పంచాయితీలను బీసీలకు కేటాయిస్తే,150 కులాలకు ఏ విధంగా



న్యాయం చేయలేమని, దీంతో చాలా బీసీ కులాలు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కోల్పోవడమే కాకుండా భవిష్యత్తులో బీసీలు వివిధ రంగాల్లో కనుమరుగయ్యే ప్రమాదం ఉంటుందని అన్నారు.జిల్లాలోని 482 గ్రామ పంచాయితీలకు గాను కేవలం 19 గ్రామ పంచాయితీలను అంటే 4 శాతం మాత్రమే బీసీలకు రిజర్వ్ చేశారని,42 శాతం మాటేమిటో గానీ కనీసం గతంలో ఉన్న 23 శాతం కూడా కేటాయించలేదని ఆయన తెలిపారు.జిల్లాలోని 18 మండలాల్లో ఉన్న అన్ని గ్రామాల్లో ఏ ఒక్క గ్రామ పంచాయితీ బీసీలకు రిజర్వేషన్ చేయలేదని,ఆయా మండలాల్లో "0" రిజర్వేషన్ ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.46 ను, రిజర్వేషన్ షెడ్యూల్ ను, ఎన్నికల నోటిఫికేషన్ ను రద్దు చేసిన తర్వాతనే స్థానిక సంస్థలకు ఎలక్షన్లను నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అనపురం వెంకన్న, సముద్రాల సోమన్న, కొదునూరి సదాకర్, డొనక ఐలయ్య , మిట్టకోల లక్ష్మణ్, బౌరిశెట్టి అల్లా బాబు, గాదగాని రమేష్, బండారి మార్కండేయ, కస్తూరి పులేందర్, సూర యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు




**నమస్తే భారత్ :-తొర్రూరు** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ, రాజ్యాంగం ప్రతి పౌరుడికి అందించిన హక్కులని తెలిపారు.రాజనీతి శాస్త్ర విభాగాధిపతి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలను సమాజంలో ప్రతిష్ఠించడం ఎంతో ముఖ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం సునీల్, వాల్య నాయక్, రాధిక, కిరణ్మయి, రజిత, వెంకన్న, విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధం

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్
- జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయతీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు
- ఎంపీడీఓ కార్యాలయాల్లో ఏర్పాట్ల పరిశీలన



**పాపన్నపేట,నవంబర్,26, (నమస్తే భారత్ ప్రతినిధి)**
రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పాపన్నపేట, టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 27వ తేదీ



ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించి గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామపంచాయతీ ప్రధాన కూడళ్లలో ప్రదర్శింప చేయాలని అన్నారు. అలాగే ఓటరు జాబితా కూడా ప్రదర్శింపజేయాలని సూచించారు. నామినేషన్లు ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉంటుందని ఈనెల 29వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. 30వ తేదీన నామినేషన్లు పరిశీలన, డిసెంబర్ 1వ తేదీన అప్పీళ్లు, 2వ తేదీన డిస్పోజల్, 3వ తేదీన ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్లు స్వీకరణకు 147 మంది రిటర్నింగ్ అధికారులను నియమించామని తెలిపారు.ప్రతి రిటర్నింగ్ అధికారుల కేంద్రాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వ్యక్తి గరిష్టంగా నాలుగు సెట్లు నామినేషన్ సెట్లు దాఖలు చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. నామినేషన్ లో ఖచ్చితంగా తేదీ, సమయం, క్రమ సంఖ్య నమోదు చేయాలని సూచించారు. నామినేషన్లలో అభ్యర్థి సంతకం, ధ్రువీకరణ ప్రతిపాదకుని సంతకం ఉండాలని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో160 గ్రామపంచాయ తీలలో 1402 వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణకు చేసిన హెల్ప్ డెస్క్ లు, ఇతర ఏర్పాట్లను పరిశీలించామని వివరించారు.ఇప్పటికే ఎన్నికల నేపథ్యంలో ఆర్ఓ, ఏఆర్ఓలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశామని, జోనల్, మండల ఆఫీసర్లు, ఎంసీసీ నోడల్ ఆఫీసర్లు, ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను నియమించి శిక్షణ పూర్తి చేశామని పేర్కొన్నారు.ఎఫ్ ఎస్ టీ, ఎస్ఎస్ టీ టీంలను విధులునిర్వర్తిస్తున్నాయని తెలిపారు.అన్ని ఆర్ఓ కార్యాలయాల్లో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని,ఎన్నికకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో పెట్టాలని, నామినేషన్ల స్వీకరణ ఇతర వివరాలు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో మొదటి రెండు, మూడో విడతలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలాల ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కాంప్లెక్స్ లో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

- కోర్టు లో రాజ్యాంగ పీఠికను చదివిన కోర్టు న్యాయమూర్తులు, కోర్ట్ సిబ్బంది
- కోర్టు సిబ్బందిచే రాజ్యాంగ పీఠికను చదివించిన 16వ అదనపు జిల్లా జడ్జి స్వాతి రెడ్డి
- కార్యక్రమం లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కొత్త రవి



**నమస్తే భారత్ షాద్ నగర్ నవంబర్26:**భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని హైకోర్టు ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు కోర్టు ప్రాంగణంలో ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 16వ అదనపు జిల్లా జడ్జ్ మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్.స్వాతి రెడ్డి భారత రాజ్యాంగంలోని పీఠిక లిభారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగ నిర్మించుకోవడానికి పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ఆలోచన, భావప్రకటన, విశ్వాసము, ధర్మము, ఆరాధనలలో స్వేచ్ఛను అంతస్తు (హోదా) లోను, అవకాశములోను సమానత్వమును చేకూర్చుటకు మరియు వారందరిలో వ్యక్తి గౌరవమును, జాత్యైక్యతను మరియు అఖండతను తప్పక సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిష్టాపూర్వకముగ తీర్మానించుకొని 26 నవంబర్ 1949న మన రాజ్యాంగపరిషత్తులో పరిగ్రహించి శాసనంగా రూపొందించుకొన్న ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాము అని చదువుతూ కోర్టు సిబ్బందిచే చదివించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.


# రైతన్న మీకోసం కార్యక్రమం

**(నమస్తే భారత్ )తుగ్గలి మండలం** మారెళ్ళ గ్రామంలో పత్తికొండ శాసనసభ్యులు శ్రీ కెఈ శ్యాం కుమార్ గారి ఆదేశాల మేరకు మారెళ్ళ గ్రామంలో నిర్వహించడం జరిగింది గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు పాల్గొని రైతుల ఇంటింటికి తిరిగి ప్రభుత్వం నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నదాత సుఖీభవ అదేవిధంగా పంటలు ఏ విధంగా పండించాలి పంటలు పండించడానికి ఖర్చు తగ్గించడానికి రైతాంగం ఎలాంటి ఇబ్బందులు పడకుండా రైతులురైతాంగం ఎలాంటి ఇబ్బందులు పడకుండా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి విధివిధానాలను పంటలు మార్పిడి గురించి



తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎడవల్లి తిమ్మప్పగ్రామ , అగ్రికల్చర్ ఎంపీఈ ఓ అనిల్ నాయుడు,, మారెళ్ళ గ్రామం కమిటీ అధ్యక్షులు మొర్రి బలరాముడు,మాజీ ఎంపీటీసీ ఈ.వెంకట రాముడు దేవరింటి వెంకట రాముడు సున్నపు సూరి గ్రామ రైతు సోదరులు మారెళ్ళ గ్రామ కమిటీ గ్రామ నాయకులు మహిళా రైతులు తదితరులుపాల్గొన్నారు.

# తుగ్గలి తాసిల్దార్ కార్యాలయంలో ఘనంగా 76వ భారత రాజ్యాంగం ఆవిర్భావ దినోత్సవం





**తుగ్గలి26(నమస్తే భారత్)** తుగ్గలి తాసిల్దార్ కార్యాలయం సిబ్బందితో బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివ్వాలి అర్పించిన తాసిల్దార్ రవికుమార్, అనంతరం ఎంపీడీవో కార్యాలయం ముందున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తాసిల్దార్ రవికుమార్,మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని ప్రపంచం లోకి అతి పెద్దదైన మన భారతదేశం రాజ్యాంగం పెద్దదని రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించిన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అని మన దేశం లౌకిక దేశం మనమంతా అసమానతలు లేని సమాజం కొరకు కృషి చేయాలనిఅన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రతి అంశాన్ని పాలక ప్రభుత్వాలు అమలు చేయాలని అప్పుడే గ్రామ అభివృద్ధి దేశ అభివృద్ధి చెందుతాదని అన్నారు ప్రజలందరూ రాజ్యాంగాన్ని గౌరవించి రాజ్యాంగంలో ఉన్న హక్కులు అమలు చేసుకోవడానికి మనమంతా కృషి చేయాలని అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం పాల్గొన్నారు.

# తాడ్వాయి మండల కేంద్రములో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- తాడ్వాయి మండల కేంద్రంలో మండల నాయకులు బండారి చంద్రయ్య , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు





**ములుగు జిల్లానమస్తే భారత్(ప్రతినిధి)**
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రపంచ లోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన రూపకర్తను స్మరిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల



నాయకులు ఈ సందర్భంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు మాట్లాడుతూసామాజిక న్యాయం , స్వేచ్ఛ , సమానత్వం , సౌభ్రాతృత్వం వంటి విలువలకు పెద్దపీట వేసిన డా. బీ ఆర్ అంబేద్కర్ స్మరిస్తూ దేశ ప్రజలందరికి భారత రాజ్యాంగ దినోత్సవ శుభాకంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , మాజీ ఎంపీటీసీ ఐర్సవడ్ల నారాయణ , సింగిల్ విండో డైరెక్టర్లు రంగరబోయిన జగదీష్ , కాయితి లింగాచారి సాధు చక్రపాణి తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - ను త్వరగా చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

**కర్నూలు నవంబర్ 26(నమస్తే భారత్):**
జిల్లాలో ఎస్ ఐ ఆర్ 2026 ప్రక్రియ ను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా ఎలక్ట్రోరల్ అధికారి / జిల్లా కలెక్టర్ ఏ.సిరి అధికారులను శిక్షణా కార్యక్రమంలో ఆదేశించారు. బుధవారం సాయంకాలం ఈఆర్వోలు , ఏఈఆర్వోలు , ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దారుల కు చెందిన ఎస్ ఐ ఆర్ - 2026 శిక్షణ కార్యక్రమము ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ప్రక్రియలో వెనుక బడి ఉన్నందున అధికారులందరూ బి ఎల్ఓ లు మరియు బిఎల్ ఏ ల సహకారంతో ప్రక్రియను వేగవంతంగా చేయాలని ఆదేశి ంచారు. 2002 లో చివరిసారిగా ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిం దని ఇప్పటికీ 22 సంవత్సరాలు పూర్తి అయినదని కావున కేంద్ర ఎన్నికల సంఘం మరొకసారి ఎస్ఐఆర్ ప్రక్రియను చేపట్టడం



జరిగిందని తెలిపారు. 2002 ఎలెక్టోరల్ రోల్ ప్రకారం ఇప్పుడు అందుబాటులో ఉన్న ఎలక్ట్రోల్ రోల్ తో ఓటర్లను మ్యాపింగ్ చేసుకోవాలని ఇందుకోసం బిఎల్ఓ ప్రతి ఇంటికి కనీసం మూడుసార్లు వెళ్లి నిర్ణీత ఫారంలలో ఓటర్ వివరాలు సేకరించుకోవాలని ఆ తర్వాతనే డ్రాఫ్ట్ రోల్ లో పేర్లు ఉంచాలని తెలిపారు. మరణించిన ఓటర్ వివరాలు మరియు అందు బాటులో లేని ఓటర్ల వివరాలు నిర్ణీత ఫారాల లో సేకరించుకొని నోటీసులు అందజేసి తొలగించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ , డి ఆర్వో వెంకట నారాయణమ్మ , జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి , కర్నూలు మున్సిపల్ కమిషనర్. విశ్వనాథ్ ,.. జిల్లా ఎన్నికల విభాగం చూపెట్టెంట్ మురళి ఈ ఆర్వో లు, ఏఈఆర్వోలు , ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్న సూచనల మేరకు

**- ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**



**ములుగు జిల్లానమస్తే భారత్(ప్రతినిధి)** స్థానిక ఎన్నికలకు , నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరినా తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ తాడ్వాయి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ మీడియా సమావేశం లో మాట్లాడుతూపార్టీ ఎవరికీ టికెట్ ఇచ్చిన సమన్వయంతో ప్రతీ ఒక్కరూ పార్టీ కోసం పని చేయాలని నాయకులకు , కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సర్పంచ్ , వార్డ్ మెంబర్స్ అభ్యర్థులు ఆశావాహులు పార్టీ యొక్క నియమ నిబంధనలు దృష్టిలో పెట్టుకొని పార్టీ కోసం కష్టపడి ప్రతీ ఒక్క అభ్యర్థిని గెలిపించుకోవాలని అన్నారు. అదేవిదంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కటి ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులను , కార్యకర్తలను కోరారు.

# ఎస్ ఆర్ వోకేషనల్ కళాశాలను సందర్శించిన జిల్లా మాధ్యమిక విద్యాధికారి





**నర్సంపేట నవంబర్ 26 ( నమస్తే భారత్ ) :**
నర్సంపేట పట్టణంలోని ఎస్ ఆర్ వోకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు శిక్షణ పొందుతున్న ఓజెటీ సెంటర్లను జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ బుధవారం పరిశీలించారు. ఈసందర్భంగా అమ్మ హాస్పిటల్, జననీ హాస్పిటల్, సబ్‌స్టేషన్ తదితర కేంద్రాల్లో విద్యార్థుల శిక్షణ పరిస్థితులను పరిశీలించారు ఓజెటి శిక్షణ వోకేషనల్ విద్యార్థులకు అత్యంత కీలకమని, ఇంటర్మీడియట్ బోర్డు మార్గదర్శకాల ప్రకారం రెండు నెలల ఓజెటి తప్పనిసరి అని డాక్టర్ శ్రీధర్ సుమన్ తెలిపారు. శిక్షణ ద్వారా నైపుణ్యాలు, ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతాయని, విద్యార్థులందరూ ప్రతిరోజూ శిక్షణకు తప్పనిసరిగా హాజరై రోజూ నేర్చుకున్న విషయాలను రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగావకాశాల కోసం ఓజెటి శిక్షణ ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ సందర్శనలో ఎస్ ఆర్ వోకేషనల్ కళాశాల చైర్మన్ కొయ్యడి సనత్‌కుమార్ , ప్రిన్సిపాల్ కొయ్యడి శిరీష , వైస్ ప్రిన్సిపాల్ అజ్మీరా సూరయ్య , ఏవో లైన్ ప్రవీణ్ , లెక్చరర్స్ సంతోష్ , రమేష్ , వెంకన్న , నగేష్ , సునీత , దేవ్ సింగ్ కుమార్ , జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణపేట కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభం





**నారాయణపేట జిల్లా / నమస్తే భారత్** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలసి ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డీ సీ రాజేందర్ గౌడ్, డీపీఆర్ వో రషీద్, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, డీపీఆర్ వో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లేబర్ కోడులను వెంటనే ఉపసంహరించుకోవాలి

**- ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడేమ్ మల్లేశం**




**నర్సంపేట నవంబర్ 26 ( నమస్తే భారత్ ) :**
కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడుల అమలును వెంటనే ఉపసంహరించుకోవాలని, ఏఐఎఫ్టియు న్యూ ఆధ్వర్యంలో నర్సంపేటలోని అమరవీరుల స్తూపం ముందు అమలు జీవో కాపీలను దగ్ధం చేసి నిరసన తెలిపారు. దుగ్గొండి మండలం నల్లబెల్లి ఖానాపురం నర్సంపేట రాజుపేట ఏరియా మహేశ్వరి ఏరియా వరంగల్ జిల్లా సెంటర్ తదితర ఏరియాలలో ఏఐఎఫ్టీయూ న్యూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఈ కార్యక్రమం ను ఉద్దేశించి ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడేమ్ మల్లేశం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, మోడీ సర్కార్ కరోనాకాలం 2021 లోనే కార్మిక వర్గం అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడులను, ఆగ మేఘాల మీద తీసుకురావడం జరిగిందన్నారు. ఆనాటి నుండి నేటి వరకు కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడులను రద్దు చేయాలని, కార్మిక వర్గం దేశవ్యాప్తంగా పోరాటం చేస్తున్న , కార్మిక వర్గం యొక్క విన్నపాన్ని మన్నించకుండా, మొన్న జరిగిన బీహార్ ఎన్నికల ఫలితాల వెంటనే తాము తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను దేశవ్యాప్తంగా అమలు చేయడానికి జీవోను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడుల ఫలితంగా కార్మికులు అనేక సంవత్సరాలుగా, అనేకమంది కార్మికుల త్యాగాల ఫలితముగా, పోరాడి సాధించుకున్న హక్కులు మొత్తం హరించబడతాయని తెలిపారు. సంఘం పెట్టుకునే హక్కు గాని వేతనాల పెంపు కోసం సమ్మె చేసుకునే హక్కు గాని, ప్రమాదాలు జరిగితే నష్టపరిహారాలు పొందే హక్కు గాని, ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచటం. కార్మిక హక్కులను రద్దుచేసి యాజమాన్యం వేసే ఎంగిలి మెతుకులపై ఆధారపడాల్సిన పరిస్థితిని కార్మిక వర్గానికి మోడీ సర్కార్ తీసుకువచ్చిందన్నారు. ప్రధానంగా మోడీ సర్కార్ సామ్రాజ్యవాదా, బహుళ జాతి కంపెనీల, బడా పెట్టుబడిదారులకు భారతదేశ కార్మిక వర్గ శ్రమను కారు చౌకగా కట్టబెట్టడానికె ఈ లేబర్ కోడులను తీసుకువచ్చింది. కానీ కార్మిక వర్గానికి, వారి జీవితాలకు ఈ లేబర్ కోడులు వెలుగునిస్తాయని, వారి జీవితాలను మెరుగుపరుస్తాయని తప్పుడు ప్రచారానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుంది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనను తాము తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడుల అమలును వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిచో కార్మిక వర్గం సంగటితంగా ఐక్యంగా నిలబడి తమ హక్కులను తాము కాపాడుకుంటారని తెలియ పరచటము జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కామ్రేడ్ భూమా అశోక్, శివరాత్రి కుమారస్వామి, ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర నాయకులు రుద్రారపూ ఎల్లన్న, బైరబోయిన ఐలయ్య,జిల్లా నాయకులు రొట్టె శ్రీనివాస్, పోషాలు, మంద మల్లయ్య, మెరుగు జనార్ధన్, బొల్లివేన రమేష్, రాజేందర్, రాజు, యాకన్న, శ్రీనివాస్, సదానందం ఏకాంబరం, ఐలయ్య, రవి, చిరంజీవి, ప్రశాంత్ ,లక్ష్మణ్ బాబు, సదానందం, రాజు, రవి, చంద్రమౌళి, లింగన్న,ఇప్ప బాబు సదానందం, రాజు కుమారస్వామి, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అంబర్‌పేటలో ఎస్సై గన్ మిస్సింగ్ ఆర్థిక ఇబ్బందులతో తాకట్టు పెట్టాడని అనుమానాలు!



**హైదరాబాద్** :ఓ విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. దొంగలు, నేరస్తుల నుంచి ప్రజలను కాపాడాల్సిన ఓ పోలీసు అధికారి తుపాకీనే మిస్సయ్యింది. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఓ ఎస్సై.. రికవరీ చేసిన బంగారంతో పాటు తన సర్వీస్ రివాల్వర్‌ను తాకట్టు పెట్టినట్లుగా తెలుస్తోంది.
వివరాల్లోకి వెళ్తే.. అంబర్‌పేట పోస్ స్టేషన్ పరిధిలో ఓ దొంగతనం కేసులో రికవరీ చేసిన బంగారంతో పాటు ఎస్సై భాను ప్రకాశ్ తుపాకీ మిస్సయినట్లుగా తాజాగా తోటి సిబ్బంది గుర్తించారు. దీనిపై ఉన్నతాధికారులు ప్రాథమికంగా విచారణ జరపగా ఎస్సై ఎలాంటి సమాధానం చెప్పలేదు. అయితే రికవరీ చేసిన బంగారంతో పాటు తుపాకీని కూడా ఓ పాన్ బ్రోకర్ షాపులో ఎస్సై అమ్మినట్లుగా అనుమానాలు వస్తున్నాయి. ఆర్థిక ఇబ్బందులతోనే తన గన్‌ను ఎస్సై తాకట్టు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో ఎస్సై భానుప్రకాశ్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అలాగే గన్ మిస్సింగ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఓయూను సందర్శించిన చెక్ రిపబ్లిక్ వర్సిటీ బృందం

**ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 26 :**
ఉస్మానియా యూనివర్సిటీని చెక్ రిపబ్లిక్‌కు చెందిన వెస్ట్ బొహీమియా యూనివర్సిటీకి చెందిన అధికారుల బృందం బుధవారం సందర్శించింది. ఈ సందర్భంగా వారు వివిధ అంశాలపై చర్చించారు. రెండు యూనివర్సిటీల మధ్య పరస్పర అవగాహనా ఒప్పందం కుదుర్చుకునేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను అంచనా వేసుకున్నారు. సంయుక్త ప్రాజెక్టుల సమన్వయం, ఫ్యాకల్టీ, స్టూడెంట్ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రామ్స్, సంయుక్త పరిశోధనా ప్రచురణలు, సంయుక్త సదస్సులు, ఇతర విద్యాపరమైన కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలను వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ బొహీమియా యూనివర్సిటీ వైస్ డీన్ ప్రొఫెసర్ జాన్ మిచాలిక్, ఇంటర్నేషనల్ రిలేషన్స్ హెడ్ కేతరీనా న్యూటన్, ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ టు వీసీ ప్రొఫెసర్ జితేందర్‌కుమార్ నాయక్, ఆఫీస్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎఫైర్స్ (ఓఐఏ) డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ, జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ హమీద్, డాక్టర్ నాగేశ్వర్‌రావు, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, డీన్లు ప్రొఫెసర్ సుధ, ప్రొఫెసర్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# చిత్తుగా ఓడిన టీమిండియా

- సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన దక్షిణాఫ్రికా
- రెండో టెస్టులో దక్షిణాఫ్రికా ఘన విజయం
- 140 పరుగులకే కుప్పకూలిన భారత్
- 408 పరుగుల భారీ తేడాతో గెలుపు

భారత క్రికెట్ జట్టుకు టెస్టుల్లో మరో ఘోర ఓటమి ఎదురైంది. గతేడాది న్యూజిలాండ్ చేతిలో 0-3తో వైట్ వాష్ అయిన భారత జట్టు.. సరిగ్గా ఏడాది తర్వాత మరోసారి వైట్ వాష్ అయ్యింది. అయితే ఈసారి సౌతాఫ్రికా చేతిలో.. రెండో టెస్టులో ఘోరంగా ఓడింది. ఏకంగా 408 పరుగు తేడాతో చిత్తు చిత్తుగా ఓడింది. ఈ క్రమంలో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను 2-0తో దక్షిణాఫ్రికా క్లీన్ స్వీప్ చేసింది. కాగా భారత టెస్టు క్రికెట్ చరిత్రలో ఇన్ని పరుగుల తేడాతో ఓడడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. మ్యాచ్‌ను డ్రా చేసుకోవాలంటే చివరి రోజంతా క్రీజులో నిలవాల్సిన పరిస్థితిలో.. ఓవర్ నైట్ స్కోరు 27/2 తో ఐదో రోజు రెండో ఇన్నింగ్స్‌ను భారత్ కొనసాగించింది. అయితే మరో 113 పరుగులు జోడించి మిగిలిన 8 వికెట్లను కోల్పోయింది. టీమిండియా బ్యాటర్లలో రవీంద్ర జడేజా (54 87 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్లు) హాఫ్ సెంచరీ చేశాడు. యశస్వి జైస్వాల్ (13), సాయి సుదర్శన్ (14), వాషింగ్టన్ (16) లు మినహా మిగిలిన అందరూ సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో సైమన్ హార్మర్ ఆరు వికెట్లు తీశాడు. కేశవ్ మహరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, సేనురన్ ముత్తుసామిలు చెరో వికెట్ పడగొట్టారు. యశస్వి జైస్వాల్(13), కేఎల్ రాహుల్(6), సాయి సుదర్శన్(14), కుల్దీప్ యాదవ్(5), ధ్రువ్ జురెల్(2), రిషభ్ పంత్(13), వాషింగ్టన్ సుందర్(16), మహమ్మద్ సిరాజ్(0) తీవ్రంగా నిరాశపర్చారు. సౌతాఫ్రికా బౌలర్లలో సిమన్ హార్మర్(6/37) ఆరు



వికెట్లతో భారత్ పతనాన్ని శాసించగా.. కేశవ్ మహరాజ్(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, సీనర్ ముత్తుసామి తలో వికెట్ తీసారు. రెండో ఇన్నింగ్స్‌ల్లో కలిపి భారత్.. సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్ స్కోర్‌ను కూడా చేయలేకపోయింది. రోడ్డులాంటి పిచ్‌పై భారత బ్యాటర్లు విఫలమవ్వడం అభిమానులను ఆందోళనకు గురి చేస్తోంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 489 పరుగుల భారీ స్కోర్ చేసింది. సెనరన్ ముత్తుసామి(206 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 109) సెంచరీ సాధించగా.. మార్కో జాన్సెన్(91 బంతుల్లో 6 ఫోర్లు, 7 సిక్సర్లతో 93) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. అనంతరం భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకే ఆలౌటైంది. యశస్వి జైస్వాల్(58), వాషింగ్టన్ సుందర్(48) మినహా మరే బ్యాటర్ రాణించలేదు. మార్కో జాన్సెన్ 6 వికెట్లతో భారత్ పతనాన్ని శాసించాడు. ఇప్పటికే ఈ సిరీస్‌లో సౌతాఫ్రికా 1-0తో ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ డ్రా అయినా సిరీస్‌ను ఆ జట్టే కైవసం చేసుకుంటుంది. మ్యాచ్ సంక్షిప్త స్కోరు..దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్-489 ఆలౌట్‌భారత తొలి ఇన్నింగ్స్-201 ఆలౌట్‌దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్-260 5 డిక్లేర్ భారత్ రెండో ఇన్నింగ్స్-140 ఆలౌట్

# కన్నీటి పర్యంతమైన రిషభ్ పంత్, గంభీర్!

టెస్ట్ క్రికెట్‌లో టీమిండియా మరో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. వరుసగా రెండో ఏడాది సొంతగడ్డపై క్లీన్ స్వీప్ అయ్యింది. సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన రెండో టెస్ట్‌లో టీమిండియా 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే పరుగుల పరంగా టీమిండియాకు అతిపెద్ద ఘోర పరాజయం ఇది. దాంతో సౌతాఫ్రికా ఈ రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేసింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్ట్ సిరీస్ విజయాన్నందుకుంది .549 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భాగంగా 27/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌లో 140 549 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో భాగంగా 27/2 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఆఖరి రోజు ఆటను ప్రారంభించిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌లో 140 పరుగులకే కుప్పకూలింది. భారత బ్యాటర్లలో రవీంద్ర జడేజా(87 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 54) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో సిమన్ హార్మర్(6/37) ఆరు వికెట్లతో భారత్ పతనాన్ని శాసించగా.. కేశవ్ మహరాజ్(2/37) రెండు వికెట్లు పడగొట్టాడు. మార్కో జాన్సెన్, సీనర్ ముత్తుసామి తలో వికెట్ తీసారు. టీమిండియా పరాజయం ఖాయమైన క్షణం తాత్కలిక కెప్టెన్ రిషభ్ పంత్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. ఉబికి వస్తున్న దు:ఖాన్ని రిషభ్ పంత్ ఆపుకునే ప్రయత్నం చేశాడు. కన్నీళ్లను తుడుచుకుంటూ కనిపించాడు. మరోవైపు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా తీవ్ర బాధలో కనిపించాడు. ఈ ఓటమిని ఈ ఇద్దరూ ఏ మాత్రం జీర్ణించుకోలేకపోయారు. ఈ




ఇద్దరూ బాధపడుతూ ఉన్న ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. మ్యాచ్ అనంతరం బ్రాడ్‌కాస్టర్‌తో రిషభ్ పంత్ భావోద్వేగంగానే మాట్లాడాడు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోకపోవడంతోనే ఓటమిపాలయ్యామని చెప్పాడు. ఈ ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని మరింత మెరుగవుతామని తెలిపాడు. మరోవైపు గౌతమ్ గంభీర్ ఈ ఓటమికి తనతో సహా జట్టులోని ప్రతీ ఒక్కరు నిందలు పడాల్సిం దేనని అభిప్రాయపడ్డాడు. హెడ్ కోచ్‌గా తన భవితవ్యాన్ని బీసీసీఐ నిర్ణయిస్తుందని చెప్పాడు. జట్టు కంటే ఎవరూ ఎక్కువ కాదని తాను తరుచూ చెబుతూ ఉంటానని గుర్తు చేశాడు. అయితే తన హయాంలోనే ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్‌తో పాటు ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా టెస్ట్ సిరీస్ సమం చేసుకుందని తెలిపాడు.

# ఆస్ట్రేలియాపై గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలి

- టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్
- ప్రజల నుంచి మద్దతు అద్భుతం: రోహిత్ శర్మ

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 ఫైనల్లో ఆస్ట్రేలియాను ఓడించాలని ఉందని టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తెలిపాడు. అహ్మదాబాద్ వేదికగా జరిగే ఫైనల్లో ఆస్ట్రేలియాపై గెలిచి ప్రతీకారం తీర్చుకోవాలనే కసితో ఉన్నామని తన మనసులోని మాటను బయటపెట్టాడు. అప్‌కమింగ్ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి సంబంధించిన షెడ్యూల్‌ను ఐసీసీ మంగళవారం ప్రకటించింది. ఈ షెడ్యూల్ ప్రకటన కార్యక్రమానికి సూర్యకుమార్ యాదవ్‌తో పాటు టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, భారత మహిళల వన్డే సారథి హర్మన్‌ప్రీత్ కౌర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అప్‌కమింగ్ టీ20 టోర్నీకి రోహిత్ శర్మను బ్రాండ్ అంబాసిడర్‌గా ఐసీసీ నియమించింది. షెడ్యూల్ ప్రకటన సందర్భంగా హోస్ట్ జతిన్ సప్రు ఫైనల్లో ఏ జట్టును ఓడించాలనుకుంటున్నారని సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించాడు. అందుకు సూర్య.. 'అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాను ఓడించాలనుకుంటున్నాం.'అని నవ్వుతూ బదులిచ్చాడు. ఇదే వేదికగా జరిగిన పురుషుల వన్డే ప్రపంచకప్ 2023 టోర్నీ ఫైనల్లో భారత్ ఓటమిపాలైన సంగతి తెలిసిందే. ఈ




టోర్నీలో ఓటమెరుగని జట్టుగా ఫైనల్ చేరిన భారత్.. ఆస్ట్రేలియా చేతిలో మాత్రం ఖంగుతిన్నది. తృటిలో టైటిల్ చేజార్చుకుంది. ఈ క్రమంలోనే అదే మైదానంలో ఆస్ట్రేలియాను ఓడించి ప్రతీకారం తీర్చుకునే యోచనలో తమ జట్టు ఉందని సూర్యకుమార్ యాదవ్ స్పష్టం చేశాడు. ఈ టోర్నీలో పాకిస్థాన్, యూఎస్ఏ, నెదర్లాండ్స్, నమీబియాతో భారత్ గ్రూప్-ఏలో ఉంది. ఫిబ్రవరి 7న అమెరికాతో ముంబై వేదికగా జరిగే మ్యాచ్‌తో టీమిండియా తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. గ్రూప్-ఏ చాలా బాగుందని చెప్పిన సూర్యకుమార్ యాదవ్.. టీ20ల్లో ఎప్పుడు ఏ జట్టు బాగా ఆడుతుందో చెప్పలేమన్నాడు. ఇద్దరు బ్యాటర్లు, ఇద్దరు బౌలర్లు సత్తా చాటితే ఫలితం మారిపోతుందని అని చెప్పుకొచ్చాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు తమ కుర్రాళ్లు ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటారని సూర్య తెలిపాడు. ఆసియా కప్‌లో ఆ జట్టుతో తమకు మంచి అనుభవం దక్కిందని గుర్తు చేసుకున్నాడు. తమ ఫోకస్ ఎప్పుడూ క్రికెట్‌పైనే ఉంటుందని, ఇతర విషయాలను పట్టించుకోమని నవ్వుతూ బదులిచ్చాడు. ప్రపంచకప్‌లో పాక్‌తో పోరు మంచి మ్యాచ్ అవుతుందని చెప్పాడు. రోహిత్ శర్మ మాత్రం ఏ జట్టుతోనైనా పర్లేదని, కానీ భారత్ ఫైనల్ చేరాలని, విజేతగా నిలవాలని కోరుకుంటున్నానని తెలిపాడు. 'టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత్ ఫైనల్ చేరాలని కోరుకుంటున్నా. గతంలో జరిగిందేదో జరిగిపోయింది (వన్డే ప్రపంచకప్ ఓటమి). అదే స్టేడియంలో ఆస్ట్రేలియాను ఫైనల్లో ఓడించాలని సూర్య ఎంతో బాధతో చెప్పాడు. భారత్.. ఏ జట్టుతో ఫైనల్స్ ఆడినా.. విజేతగా చూడాలని కోరుకుంటున్నా.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా విజేతగా నిలవాలని తాను కోరుకుంటున్నానని మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. ప్రత్యర్థి ఎవరనేది అనవసరమని టీమిండియా ఫైనల్ చేరడమే ముఖ్యమన్నాడు. వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ ఓటమికి ప్రతీకారం అవసరం లేదని, జరిగిందేదో జరిగిపోయిందని తెలిపాడు. సూర్యకుమార్ యాదవ్ బాధలో ఆసీస్‌ను ఓడించాలనే మాట అన్నాడని చెప్పాడు. హోస్ట్ జతిన్ సప్రు ఫైనల్లో ఏ జట్టును ఓడించాలనుకుంటున్నారని సూర్యకుమార్ యాదవ్‌ను ప్రశ్నించగా.. 'అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాను ఓడించి ప్రతీకారం తీర్చుకుంటాం'అని నవ్వుతూ బదులిచ్చాడు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన రోహిత్ శర్మ గతం గతః అని, ఫైనల్లో ప్రత్యర్థి ఎవరా? అనేది అనవసరమని అభిప్రాయపడ్డాడు. 'టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భారత్ ఫైనల్ చేరాలని కోరుకుంటున్నా. గతంలో జరిగిందేదో జరిగిపోయింది(వన్డే ప్రపంచకప్ ఓటమి). అదే స్టేడియంలో ఆస్ట్రేలియాను ఫైనల్లో ఓడించాలని సూర్య ఎంతో బాధతో చెప్పాడు. భారత్.. ఏ జట్టుతో ఫైనల్స్ ఆడినా.. విజేతగా చూడాలని కోరుకుంటున్నా. ఈ టోర్నీ భారత్‌లో జరుగుతుండటం గొప్ప విషయం. బ్రాండ్ అంబాసిడర్‌గా కొత్త పాత్రలో ఈ టోర్నీతో అనుబంధం కలిగి ఉండటం చాలా సంతోషంగా ఉంది. ఈ టోర్నీలో పాల్గొనే 20 జట్లకు నా శుభాకాంక్షలు. వారికి మంచి అనుభూతి దక్కాలని, భారతదేశ ఆతిథ్యాన్ని ఆస్వాదించాలని కోరుకుంటున్నా. ఈ టోర్నీ కోసం మా కుర్రాళ్లు ఉత్సాహంగా ఉన్నారు. భారత జట్టు తరఫున మైదానంలోకి దిగినప్పుడు ఆ భావోద్వేగం చాలా భిన్నంగా ఉంటుంది. సొంతగడ్డపై ఆడటం భిన్నమైన అనుభూతినిస్తోంది. ఒత్తిడి కూడా ఉంటుంది. కానీ ప్రజల నుంచి వచ్చే మద్దతు మాత్రం అద్భుతం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

# ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది

- జట్టుగా మేం చాలా మెరుగవ్వాలి
- మ్యాచ్ అనంతరం రిషభ్ పంత్

జట్టుగా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోకపోవడంతోనే ఘోర పరాజయాన్ని ఎదుర్కొన్నామని టీమిండియా తాత్కలిక టెస్ట్ కెప్టెన్ రిషభ్ పంత్ అన్నాడు. ప్రత్యర్థి తమ కంటే మెరుగైన ప్రదర్శన చేసిందని చెప్పాడు. రెండు టెస్ట్‌ల సిరీస్‌లో భాగంగా సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన ఆఖరి టెస్ట్‌లో టీమిండియా 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ విజయంతో సౌతాఫ్రికా 2-0తో సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి చరిత్ర సృష్టించింది. 93 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో టీమిండియా వరుసగా రెండో ఏడాది సొంతగడ్డపై క్లీన్ స్వీప్ అయ్యింది. గతేడాది ఇదే సమయంలో న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌ను 3-0తో కోల్పోయింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్ గెలిచింది. మ్యాచ్ అనంతరం మాట్లాడిన రిషభ్ పంత్.. ఈ ఘోర పరాజయం తీవ్ర నిరాశకు గురిచేసిందన్నాడు. సౌతాఫ్రికా తమ కంటే మెరుగ్గా ఆడిందని కొనియాడాడు. 'ఈ ఓటమి తీవ్ర నిరాశకు గురి చేసింది. జట్టుగా మేం చాలా మెరుగవ్వాలి. మా కంటే బాగా ఆడిన సౌతాఫ్రికాకు ఈ గెలుపు దక్కాల్సిందే. సిరీస్ మొత్తం వారు ఆధిపత్యం చెలాయించారు. అయితే క్రికెట్‌ను ఏ మాత్రం తేలికగా



తీసుకోవద్దనే విషయం మరోసారి స్పష్టమైంది. సొంతగడ్డపై ఆడుతున్నామనే అడ్వాంటేజ్ ఉన్నా.. కొన్నిసార్లు మ్యాచ్‌లో ముందంజలో నిలిచినా.. వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయాం.

# పాకిస్థాన్ కంటే దిగజారిన భారత్



సౌతాఫ్రికాతో ఘోర పరాజయం అనంతరం వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్స్ టేబుల్‌లో భారత్ స్థానం దిగజారింది. దాయాదీ పాకిస్థాన్ కంటే భారత్ స్థానం కిందకు పడిపోయింది. సౌతాఫ్రికాతో బుధవారం ముగిసిన రెండో టెస్ట్‌లో రిషభ్ పంత్ సారథ్యంలోని భారత జట్టు 408 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. ఈ ఘోర పరాజయంతో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో కోల్పోయింది. 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. 93 ఏళ్ల భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో సొంతగడ్డపై ఇది మూడో క్లీన్ స్వీప్ కాగా.. వరుసగా రెండోది. ఈ రెండు పరాజయాలు కూడా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలోనే ఎదురు కావడం భారత టెస్ట్ క్రికెట్ భవిష్యత్తుపై ఆందోళన రేకెత్తిస్తోంది. తాజా పరాజయంతో డబ్ల్యూటీసీ పాయింట్స్ టేబుల్‌లో టీమిండియా ఏకంగా ఐదో స్థానానికి పడిపోయింది. శత్రు దేశం పాకిస్థాన్ భారత్ కంటే ముందు నిలవడం చూసి అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇంగ్లండ్ పర్యటనతో డబ్ల్యూటీసీ 2027 సైకిల్ ప్రారంభించిన భారత్ ఇప్పటి వరకు 9 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో నాలుగు గెలిచి మరో నాలుగు మ్యాచ్‌ల్లో ఓడింది. మరో మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. అగ్రస్థానంలో ఆస్ట్రేలియా కొనసాగుతుండగా.. సౌతాఫ్రికా రెండో స్థానంలో నిలిచిం ది. శ్రీలంక, పాకిస్థాన్ భారత్ కంటే ముందు న్నాయి. గత రెండేళ్లలో సొంతగడ్డపై భారత టెస్ట్ టీమ్‌కు ఇది రెండో వైట్‌వాష్. గతేడాది ఇదే సమయంలో భారత్ 0-3తో న్యూజిలా ండ్ చేతిలో వైట్‌వాష్ అయ్యింది. ఈ పరాజ యంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించుకోలేకపోయింది. అప్పుడు కూడా స్పిన్ పిచ్‌లపై భారత బ్యాటర్లు విఫలమై మూల్యం చెల్లిం చుకున్నారు. ఆ తర్వాత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఓడిపోగా.. సీనియర్ ఆటగాళ్లు అయిన రవిచంద్రన్ అశ్విన్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. టెస్ట్ టీమ్ పగ్గాలు అందుకున్న శుభ్‌మన్ గిల్.. ఇంగ్లండ్ గడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చి ఐదు టెస్ట్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేశాడు. కానీ తాజా సిరీస్‌కు అతను గాయంతో దూరం కాగా.. టీమిండియా మునపటి ఫలితాన్నే రిపీట్ చేసింది. ఈ సిరీస్ తర్వాత టీమిండియాకు టెస్ట్‌ల్లో సుదీర్ఘ విరామం దొరకనుంది. వచ్చే ఏడాది అఫ్గానిస్థాన్‌తో ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడనున్న భారత్.. మళ్లీ 2027లోనూ టెస్ట్ సిరీస్‌లు ఆడనుంది. ఈ సుదీర్ఘ విరామాన్ని టీమిండియా టెస్ట్ టీమ్ బలోపే తానికి ఉపయోగించుకోవాలనే చర్చ జరుగుతోంది.

మల్కాజిగిరి
Volume : 1
Issue No : 98

గురువారం,
నవంబర్ 27, 2025

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# లైకాతో వివాదం..

## నటుడు విశాల్‌కు కోర్టులో చుక్కెదురు




ప్రముఖ తమిళ నటుడు విశాల్‌కు మద్రాసు హైకోర్టులో పాక్షిక ఊరట లభించింది. అదే సమయంలో న్యాయస్థానం నుంచి ఓ తీవ్రమైన ప్రశ్న కూడా ఎదురైంది. లైకా ప్రొడక్షన్స్‌కు చెల్లించాల్సిన రుణ వివాదంలో విశాల్‌ను దివాలా తీసిన వ్యక్తిగా ప్రకటించేందుకు సిద్ధమేనా? అని ధర్మాసనం ప్రశ్నించింది.

విశాల్ ఫిలిం ఫ్యాక్టరీ కోసం ఫైనాన్షియర్ అన్బుచెళియన్ నుంచి తీసుకున్న రూ. 21.29 కోట్ల రుణాన్ని లైకా సంస్థ చెల్లించింది. ఆ మొత్తం తిరిగి ఇచ్చే వరకు విశాల్ తన సినిమాల హక్కులను లైకాకు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. అయితే విశాల్ ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించి సినిమాలు విడుదల చేశారని లైకా కోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో 30 శాతం వడ్డీతో అసలు చెల్లించాలని సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ విశాల్ అప్పీల్ చేశారు.సోమవారం ఈ అప్పీల్‌పై జస్టిస్ ఎస్ఎం సుబ్రహ్మణ్యం, జస్టిస్ ముహమ్మద్ షఫీక్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. విశాల్ తరఫు న్యాయవాది వాదిస్తూ 30 శాతం వడ్డీ చట్టవిరుద్ధమని, వడ్డీనే రూ. 40 కోట్లకు చేరుకుంటుందని తెలిపారు. లైకా చెబుతున్నట్లు విశాల్ ధనవంతుడు కాదని పేర్కొన్నారు.దీనిపై స్పందించిన న్యాయమూర్తులు "అయితే విశాల్‌ను దివాలా తీసిన వ్యక్తిగా ప్రకటించమంటారా?" అని ప్రశ్నించారు. 30 శాతం వడ్డీని దోపిడీగా అభివర్ణించిన ధర్మాసనం సింగిల్ జడ్జి ఉత్తర్వులపై మధ్యంతర స్టే విధించింది. అయితే, రూ. 10 కోట్లను కోర్టులో డిపాజిట్ చేయాలని విశాల్‌ను ఆదేశిస్తూ, తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

# ఆన్‌లైన్ వేధింపులపై సమంత పోరాటం..

## ఐక్యరాజ్యసమితితో కీలక భాగస్వామ్యం



ప్రముఖ సినీ నటి సమంత మహిళలపై పెరుగుతున్న ఆన్‌లైన్ వేధింపులకు వ్యతిరేకంగా పోరాడేందుకు ముందుకొచ్చారు. ఈ బృహత్కార్యం కోసం ఆమె ఐక్యరాజ్యసమితికి చెందిన 'యూఎన్ విమెన్ ఇండియా'తో చేతులు కలిపారు. ఆన్‌లైన్ వేదికగా మహిళలపై జరుగుతున్న హింసను అంతం చేయడమే లక్ష్యంగా నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు 16 రోజుల పాటు జరిగే ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో తాను పాలుపంచుకుంటున్నట్లు సమంత ఇంతకు ముందే స్వయంగా వెల్లడించారు.ఈ సందర్భంగా సోషల్ మీడియాలో తనకున్న 37 మిలియన్ల ఫాలోవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ఆన్‌లైన్ వేధింపులపై తన అనుభవాలను పంచుకున్నారు. "సోషల్ మీడియాలో అసభ్యకరమైన కామెంట్స్, ఆన్‌లైన్ బెదిరింపులు, డీప్ ఫేక్ ఫొటోల వంటి అనేక రూపాల్లో మహిళలు హింసకు గురవుతున్నారు. ఒకప్పుడు ప్రత్యక్షంగా జరిగే ఈ వేధింపులు ఇప్పుడు డిజిటల్ స్క్రీన్‌లపైకి చేరాయి. ఇది మానసికంగా కుంగదీస్తుంది, ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంది" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాను కూడా ఎన్నోసార్లు ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నానని తెలిపారు.

మహిళల్లో ఈ అంశంపై అవగాహన పెంచడమే ఈ ప్రచార కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని సమంత స్పష్టం చేశారు. ఆన్‌లైన్ హింసను అరికట్టడానికి మరింత బలమైన వ్యవస్థలు, కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. యూఎన్ విమెన్ ఇండియా నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగం కావడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు సమంత పేర్కొన్నారు.

## బాలయ్య-గోపీచంద్ మలినేని సినిమా షురూ..

# యోధుడిగా నటసింహం

డిసెంబర్ మూడో వారం నుంచి రెగ్యులర్ షూటింగ్



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో రాబోతున్న కొత్త చిత్రం బుధవారం పూజా కార్యక్రమాలతో అధికారికంగా ప్రారంభమైంది. 'వీర సింహా రెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ సినిమాకు 'ఎన్‌బీకే 111' అనే వర్కింగ్ టైటిల్ ఖరారు చేశారు. సుబ్రహ్మణ్య షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శకులు బోయపాటి శ్రీను, బాబి కొల్లి, బుచ్చిబాబు, నిర్మాత కేఎస్ రామారావు తదితర సినీ ప్రముఖులు హాజరయ్యారు.ఈ చిత్రాన్ని భారీ చారిత్రక యాక్షన్ డ్రామాగా రూపొందిస్తున్నారు. ఇందులో బాలకృష్ణ శక్తిమంతమైన యోధుడి పాత్రలో కనిపించనున్నారని చిత్రబృందం తెలిపింది. గోపీచంద్ మలినేని ఈ సినిమా కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, అంతర్జాతీయ స్థాయిలో యాక్షన్ సన్నివేశాలను తీర్చిదిద్దేందుకు ప్లాన్ చేస్తున్నారు.ఈ చిత్రంలో బాలకృష్ణ సరసన స్టార్ హీరోయిన్ నయనతార నటిస్తున్నారు. 'సింహా', 'శ్రీ రామరాజ్యం' చిత్రాల తర్వాత వీరిద్దరి కాంబినేషన్ పునరావృతం అవుతుండటంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం 'అఖండ 2' ప్రచార కార్యక్రమాల్లో ఉన్న బాలయ్య, డిసెంబర్ మూడో వారం నుంచి 'ఎన్‌బీకే 111' రెగ్యులర్ షూటింగ్‌లో పాల్గొననున్నారు.

## సెన్సార్ పనులు పూర్తి చేసుకున్న

# 'ఆంధ్రా కింగ్ తాలూకా'



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా, మహేష్ బాబు పి దర్శకత్వంలో వస్తున్న కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ఈ చిత్రం తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ తమ ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించింది. "ఆంధ్రా కింగ్ తాలూకా చిత్రానికి సర్టిఫికెట్ వచ్చింది. అందరూ చూడదగ్గ సినిమా. నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్. బుకింగ్స్ ఇప్పుడు ఓపెన్ అయ్యాయి" అని పోస్ట్ చేసింది.

ఈ సినిమాపై రామ్ పోతినేని భారీ అంచనాలు పెట్టుకున్నారు. నటుడిగానే కాకుండా ఈ చిత్రంతో ఆయన గేయ రచయితగా కూడా అరంగేట్రం చేస్తున్నారు. 'నువ్వుంటే చాలే' అనే పాటకు రామ్ స్వయంగా సాహిత్యం అందించారు. వివేక్-మెర్విన్ ద్వయం స్వరపరిచిన ఈ పాటను ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఆలపించడం విశేషం.ఒక అభిమాని (సాగర్) బయోపిక్‌గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. రామ్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఓ ప్రముఖ నటుడు (సూర్య కుమార్) పాత్రలో కనిపించనున్నారు. రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ వంటి ప్రముఖ నటులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సిద్ధార్థ నూని సినిమాటోగ్రఫీ, జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# జీడీ నాయుడు బయోపిక్...

## షూటింగ్ కు హెూండా గోల్డ్‌వింగ్ బైక్ పై వచ్చిన మాధవన్



విలక్షణ నటుడు ఆర్. మాధవన్ ప్రస్తుతం ప్రతిష్ఠాత్మక బయోపిక్ 'జీడీఎన్' చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. భారతీయ పారిశ్రామిక మార్గదర్శకుడు, సాంకేతిక రూపకర్త గోపాలస్వామి దొరైస్వామి నాయుడు (జీడీ నాయుడు) జీవిత కథ ఆధారంగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఈ సినిమా చివరి షెడ్యూల్ చిత్రీకరణ విదేశాల్లో శరవేగంగా జరుగుతోంది. ఈ సందర్భంగా మాధవన్ సోషల్ మీడియా వేదికగా అభిమానులకు షూటింగ్ విశేషాలను పంచుకుంటూ వారిలో ఆసక్తిని పెంచుతున్నారు.తాజాగా ఆయన తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఆసక్తికరమైన వీడియోను పోస్ట్ చేశారు. ఆ వీడియోలో మాధవన్, అత్యంత ఆధునికమైన హెూండా గోల్డ్‌వింగ్ స్పోర్ట్స్ టూరింగ్ బైక్‌పై షూటింగ్ లొకేషన్‌కు రావడం చూడొచ్చు. బైక్ ఆపిన తర్వాత, "జీడీ నాయుడు గారి సినిమా షూటింగ్‌కు రావడానికి ఇదే అత్యుత్తమ మార్గం. మీరేమంటారు?" అని నవ్వుతూ ప్రశ్నించి, అక్కడి నుంచి ముందుకు సాగిపోయారు. ఈ వీడియోకిఅనే క్యాప్షన్ జోడించి, తన సంతోషాన్ని ఎమోజీల రూపంలో వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.గత అక్టోబర్‌లో చిత్ర బృందం ఈ సినిమా ఫస్ట్ లుక్ టీజర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ టీజర్‌లో జీడీ నాయుడు పాత్రలోకి మాధవన్ పూర్తిగా పరకాయ ప్రవేశం చేసినట్లు కనిపించారు. తన వర్క్‌షాప్‌లో తీవ్రంగా పనిచేస్తున్న శాస్త్రవేత్తగా ఆయన కనిపించారు. మొదట వెల్డింగ్ షీల్డ్‌తో ముఖం కప్పి ఉన్నా, ఆ తర్వాత దాన్ని తొలగించగా, కళ్లజోడుతో వయసు మళ్లిన గంభీరమైన అవతారంలో దర్శనమిచ్చారు. 'భారతదేశపు ఎడిసన్'గా పేరుగాంచిన జీడీ నాయుడు పాత్రలో ఆయన మేకోవర్ అద్భుతంగా ఉందని ప్రశంసలు వెల్లువెత్తాయి. ఆ టీజర్‌ను పంచుకుంటూ, "జీడీ నాయుడు స్ఫూర్తి అధికారికంగా ఆవిష్కరించబడింది.

# ప్రభాస్ సినిమాలో రెండు సీన్లే అనుకున్నా

## : హీరోయిన్ మాళవిక మోహనన్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్'. ఈ సినిమాతో మలయాళీ ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ తెలుగు తెరకు కథానాయికగా పరిచయం కానున్నారు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ఈ చిత్రంలో తన పాత్ర గురించి ఆసక్తికరమైన విషయాలు పంచుకున్నారు. సాధారణంగా స్టార్ హీరోల సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు పెద్దగా ప్రాధాన్యం ఉండదనే అభిప్రాయం ఉందని, తాను కూడా మొదట అలాగే అనుకున్నానని ఆమె తెలిపారు."ది రాజా సాబ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించ బోతున్నాను. స్టార్ హీరో సినిమాలో అవకాశం అనగానే, రెండు పాటలు, నాలుగైదు సన్నివేశాలకే పరిమితం అనుకున్నాను. కానీ ఆ విషయంలో నేను చాలా అదృష్టవంతురాలిని. ఈ సినిమాలో నాకు మంచి ప్రాధాన్యమున్న పాత్ర లభించింది. ఒక కథానాయికకు, అది కూడా తొలి తెలుగు సినిమాలోనే ఇంత మంచి పాత్ర దొరకడం నిజంగా గొప్ప విషయం" అని మాళవిక వివరించారు.ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని, దీని కోసం తాను ఎంతగానో ఎదురుచూస్తున్నానని ఆమె అన్నారు. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ చిత్రంలో మాళవికతో పాటు నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ కూడా ఇతర కథానాయికలుగా నటిస్తున్నారు.

**Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567**